


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 23-04-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 186 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## నింగిలోకి దూసుకెళ్లిన
# పీఎస్ఎల్వీ - సి55

పీఎస్ఎల్వీ-సి55 రాకెట్ ప్రయోగం సక్సెస్

సింగపూర్ శాటిలైట్లను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన పీఎస్ఎల్వీ



తిరుపతి/నెల్లూరు, (విజయభాను న్యూస్) : శ్రీహరికోట షార్(సతీష్ ధావన్ స్పేస్‌సెంటర్) నుంచి పీఎస్ఎల్వీ-సీ 55 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఇస్రో నిర్వహించిన ఈ ప్రయోగం శనివారం మధ్యాహ్నం జరగ్గా.. రెండు విదేశీ ఉపగ్రహాలను నింగిలోకి విజయవంతంగా మోసుకెళ్లి కక్ష్యలోకి ప్రవేశపెట్టింది వాహననౌక. దీంతో షార్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో శాస్త్రవేత్తలు సంబురాల్లో మునిగిపోయారు. రాకెట్ ప్రయోగం కౌంట్‌డౌన్ ప్రక్రియ ఇస్రో చైర్మన్ సోమనాథ్ పర్యవేక్షించారు.

20.35 నిమిషాల ప్రయాణం తర్వాత కక్ష్యలోకి ప్రవేశించాయి శాటిలైట్స్. ఈ ప్రయోగంలో సింగపూర్‌కు చెందిన 741 కిలోల బరువు కలిగిన టెలియోస్-2, 16 కేజీల బరువు ఉన్న లూమిలైట్-4 ఉపగ్రహాంను సన్ సింక్రనస్ ఆర్బిట్(సూర్యానువర్తన ధ్రువ కక్ష్య)లోకి ప్రవేశట్టింది రాకెట్. పీఎస్ఎల్వీ-సీ 55 రాకెట్.. బరువు 44.4 మీటర్ల పొడవు. 228 టన్నుల బరువు. సముద్ర భద్రతను పెంచడం కోసం లూమిలైట్‌ను ప్రవేశపెట్టింది సింగపూర్. ఉపగ్రహాలను నిర్ణీతీ కక్ష్యలోకి వదిలేసిన తర్వాత.. ఆరిస్-2, పైలెట్, ఆర్కా-200, స్టార్‌బెర్రీ, డీఎస్‌వోఎల్, డీఎస్‌వోడీ-3యూ, డీఎస్‌వోడీ-06.. అనే చిన్నపాటి పేలోడ్లను సైతం ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టారు. ఈ తరహా ప్రయోగం ఇక్కడ జరగడం ఇదే తొలిసారని ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. ఇక.. ఇప్పటివరకు 424 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించింది ఇస్రో. పీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 57వ రాకెట్.

**ఏపీ సీఎం జగన్ హర్షం**

పీఎస్ఎల్వీ-సి55 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. ఇస్రో బృందాన్ని అభినందించిన ఆయన.. రెండు సింగపూర్ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా.. ఇస్రో బృందం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారాయన.

# నేడు స్వామి వారి నిజరూప దర్శనం

అనువంశిక ధర్మకర్త తొలిదర్శనం







సింహాచలం, **(విజయభాను న్యూస్) :**

నేడే స్వామి వారి నిజరూప దర్శనం స్వామి వరికి అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు సమర్పించి కుటుంబ సభ్యులకు తొలి దర్శనం చేసుకుంటారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులకు సామాన్య భక్తులకు దర్శనం కల్పిస్తారు చందనంతో నిండి ఉన్న స్వామివారి పై చందనాని తొలగించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి దర్శనం కల్పిస్తారు.


ఇప్పటికే ప్రత్యేక క్యూ లైన్ లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులకు మంచిగా సదుపాయాలు ఏర్పాటు చేశారు ఎండ వేడిమి తగలకుండా షామ్యానాలు పెండాల్సిన ఏర్పాటు చేశారు. భక్తులకు కాలికి వేడుకగలకుండా కూల్ పెయింట్ ఎక్కడెక్కడ వేయించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అతి కొద్ది మందికి మాత్రమే వాహనాలను కొండపై కనిపిస్తున్నారు. వీలైన్లో ఎటువంటి అనారోగ్య సమస్యలు సంభవించిన అందుబాటులో అంబులెన్స్‌ను ఉచిత వైద్య సేవలను అందుబాటులో ఉంచారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవా సంఘాల వారు మజ్జిగ మంచినీరు పాలు బిస్కెట్లు అందించి ఏర్పాట్లు కావించారు అత్యవసర సేవల గాను అంబులెన్స్ ను అందుబాటులో ఉంచారు అగ్నిమాపక వాహనాలను కూడా అందుబాటులో ఉంచారు భక్తులను కొండమీదకి చేర్చి కిందకి తీసుకొచ్చి బస్సులను అందుబాటులో ఉంచారు. స్వామి వారిపై ఉంచేందుకు అరగదీసిన చంద్రంలో సుగంధ ద్రవ్యాలను మిళితం చేసి పాండాగారంలో భద్రపరిచారు.

**దర్శనం టికెట్ల కోసం ఎగబాకుతున్న భక్తులు**

తెల్లవారితే దర్శనాలైనా పిఓ ఆఫీస్ చుట్టూ దర్శనం టికెట్ల కోసం ప్రదక్షిణ చేస్తున్న భక్తులు సరైన సమాచారం లేక టికెట్ల కోసం ఆఫీస్ చుట్టూ ప్రదర్శన చేస్తున్నారు సామాన్య భక్తులకు పెద్దపీట అన్న వీఐపీలకు రాజకీయ నాయకులకు పెద్ద పీట వేశారు అని సామాన్యులు గగ్గోలు

## మొదలైన చార్‌ధామ్ యాత్ర..

తెరుచుకున్న గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారాలు



చార్‌ధామ్ యాత్ర మొదలైంది. అక్షయ తృతీయ సందర్భంగా శనివారం గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారా తెరుచుకున్నాయి. మధ్యాహ్నం 12.35 గంటలకు గంగోత్రి, 12.41 గంటలకు యమునోత్రి ఆలయ ద్వారాలను తెరిచారు. మొదట గంగామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీఎం పుష్కర్ ధామి గంగోత్రి ధామ్ పోర్టల్‌ను ప్రారంభించారు.

ఆ తర్వాత యమునోత్రి ధామ్ తలుపులు తెరిచారు. చార్‌ధామ్ యాత్ర సందర్భంగా భక్తులకు సీఎం ధామి పూలవర్షం కురిస్తూ స్వాగతం పలికారు. యాత్ర సందర్భంగా గంగా తరువాయి 2లో..

## మోదీ పర్యటన వేళ ఆత్మాహుతి దాడి బెదిరింపు లేఖ..

అప్రమత్తమైన అధికారులు



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కేరళ పర్యటనకు ముందు వచ్చిన ఆత్మహుతి దాడి బెదిరింపు లేఖ తీవ్ర కలకలం రేపింది. మోదీ కేరళ పర్యటనకు వస్తే ఆత్మహాతి దాడులకు పాల్పడతామంటూ బీజేపీ కార్యాలయానికి లేఖ వచ్చింది. ఈ లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ కార్యాలయంలో అందుకున్నారు. దానిని గతవారమే పోలీసులకు అందజేశారు. దీంతో పోలీసలు, కేంద్ర ఏజెన్సీలు దర్యాప్తు ప్రారంభించాయి. ఏప్రిల్ 24, 25 తేదీల్లో కేరళలో పర్యటించనున్న సమయంలో ఈ బెదిరింపు లేఖ రావడంతో రాష్ట్రంలో అధికారుల అప్రమత్తమై హైలర్ట్ ప్రకటించారు.

ఈ మేరకు ఏడీజీపీ (ఇంటిలిజెన్స్ విభాగాం) ప్రధాని మోదీ పర్యటన సమయంలో భద్రతా ప్రోటోకాల్‌పై ఉత్తర్వులు జారీ చేసింది. అదీ మీడియాలో ప్రసారం కావడంతో ఈ లేఖ విషయం బయటకు వచ్చింది. ఆ లేఖలో మోదీ కేరళ పర్యటిస్తే.. ఆత్మహుతి దాడులకు పాల్పడతామంటూ బెదిరించారు. కొచ్చి నివాసి మలయాళంలో ఈ బెదిరింపు లేఖ రాసినట్లు ఇంటెలిజెన్స్ నివేదిక పేర్కొంది. ఐతే ఏడీజీపీ జారీ చేసిన ఉత్తర్వులు మీడియాకు లీక్ అవ్వడం వివాదాస్పదమైంది. ఇది ఘోర తప్పిదమని, దీనిపై విచారణ జరగాలని బీజేపీ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సురేంద్రన్ డిమాండ్ చేశారు. కేంద్ర సహాయ తరువాయి 2లో..

## సీబీఐ విచారణకొచ్చిన వివేకా అల్లుడు

హైదరాబాద్: వివేకా హత్య కేసులో ఆయన అల్లుడు రాజశేఖర్‌రెడ్డిని సీబీఐ అధికారులు విచారించారు. సీఆర్‌పీసీ 160 కింద నోటీసులు జారీ చేసిన సీబీఐ.. ఆయన్ను హైదరాబాద్ కార్యాలయానికి రప్పించుకొని విచారించింది. హత్యాస్థలంలో దొరికిన లేఖపై రాజశేఖర్‌రెడ్డిని సీబీఐ అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. లేఖను ఎందుకు దాచిపెట్టమని చెప్పాల్సి వచ్చిందని ప్రశ్నించినట్లు సమాచారం. సాయంత్రం 4 గంటలకు సీబీఐ కార్యాలయానికి వచ్చిన రాజశేఖర్‌రెడ్డి.. విచారణ ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లిపోయారు.

మరోవైపు ఈ కేసులో ఇటీవల అరెస్టయిన వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలతో పాటు కడప ఎంపీ అవినాష్ రెడ్డిని కూడా సీబీఐ విచారిస్తున్న తరుణంలో రాజశేఖర్‌ను విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, హత్య కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకే రాజశేఖర్‌రెడ్డిని విచారణకు పిలిపించినట్లు తెలుస్తోంది.




## చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : శ్రీ సింహాచల వరాహ లక్ష్మి నృసింహా స్వామి చందనోత్సవ ఏర్పాట్లను జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ పరిశీలించారు. శనివారం ఆయన సింహాచలం కొండపైన, దిగువన భక్తుల కొరకు జివిఎంసి తరఫున చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందనోత్సవానికి వేలాదిగా భక్తులు వస్తారని వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, పార్కింగ్, విద్యుత్తు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. నేటి రాత్రి నుండే స్వామి తరువాయి 2లో..

## నన్ను తగులబెట్టినా భయపడను.. బెదిరించినా వెనక్కు తగ్గేది లేదు

మంత్రి ఆదిమూలపు సురేష్



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : దళితుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడినందుకు తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్ క్షమాపణలు చెప్పాలని శాంతియుతంగా నిరసన తెలిపామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈ మేరకు శనివారం మంత్రి సురేష్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో చంద్రబాబు పర్యటన సందర్భంగా తాము నిరసన మాత్రమే తెలిపాము తప్ప.. దాడి చేయలేదన్నారు. ఈ విషయంలో తరువాయి 2లో..

# పార్వతీపురం జిల్లాలో విద్యా శాఖ సిబ్బంది సస్పెన్షన్ అన్యాయం

- రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వైఖరి సబబు కాదు
- ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డా. వేపాడ చిరంజీవిరావు



విజయనగరం : పార్వతీపురం, మన్యం జిల్లాలో రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పర్యటనలో డిఇఓ,వీరఘట్టం ఎం.ఇ. ఓ., కెజిబివి ప్రిన్సిపల్, జిసిడిఓ అధికారులను లను సస్పెండ్ చెయ్యడం అత్యంత బాధకరమైన సంఘటన అని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డా. వేపాడ చిరంజీవి రావు అన్నారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో కేవలం గణిత శాస్త్ర పాఠ్యపుస్తకాన్ని పంపిణీ చెయ్యలేదనే చిన్న కారణంతో సస్పెండ్ చేసి ఉపాధ్యాయులపై ఒత్తిడిని తీసుకు వచ్చి భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. సస్పెన్షన్ను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఈ విషయాన్ని తక్షణమే పునరాలోచించి సస్పెన్షన్ ను వెనుకకు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి మంచి విద్యావేత్తబీ మంచి విలువలు కలిగిన వ్యక్తిగా పేరు పొందారని.. అటువంటి వ్యక్తిని సస్పెండ్ చెయ్యడం ఉపాధ్యాయ లోకాన్ని అవమానించినట్టేనని అన్నారు. ఉన్నతాదికార్లు వారి పర్యటనలో ఏమైనా పొరపాట్లు గుర్తిస్తే మొదట సంభదిత ప్రభుత్వ సిబ్బందిని మందలించి లేదా షోకాజ్ నోటీస్ జారీ చేసి వివరణ తీసుకోవాలని అన్నారు. వివరణతో సంతృప్తి చెందకపోతే విచారణ కమిటీ వేసి అప్పుడు సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం విపరీతమైన పని ఒత్తిడి వల్ల చాలా మంది ఉపాధ్యాయులు స్వచ్ఛంద పదవీ విరమణకు ఉపక్రమిస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉద్యోగులను పరిపాలనలో భాగంగా చూడకుండా, శత్రువులుగా భావించడం సరికాదని, ఈ ధోరణిని మార్చుకోవలసి అవసరం వుందని చిరంజీవిరావు పేర్కొన్నారు.

కస్తూర్బా బాలికల పాటశాలల ఉపాధ్యాయులకు రెండు నెలల నుంచి జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం పై ఎవరిని సస్పెండ్ చెయ్యాలని ప్రశ్నించారు. ప్రభుత్వమే పుస్తకాల పంపిణీ ఆలస్యం చేసిందని.. ఈ విషయంలో ఎవరిని సస్పెండ్ చెయ్యాలని ప్రశ్నించారు. అధికారులు సమస్యను సృష్టించి పెద్దది చేయడం కన్నా దానిని పరిష్కరించడం ముఖ్యమనే విషయాన్ని గుర్తించాలని ఎమ్మెల్సీ వేపడా చిరంజీవిరావు పేర్కొన్నారు.

## అధికారులతో కలిసి వార్డులో పర్యటన చేసిన గంకల కవిత అప్పారావు

24×7 మంచి నీటి పనులు,రోడ్లు మరమ్మత్తులు పై సమీక్షా చేసిన గంకల

రోడ్లు మరమ్మత్తులు పనులు వేగవంతం చేయాలనీ అధికారులను కోరిన గంకల



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** :ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు పరిధిలో గల కొండ వాలు ప్రాంతాలు,చిన్న చిన్న వీదులను, జై భారత్ నగర్,ఇందిరానగర్,శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాలను 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు శనివారం నాడు సుడిగాలి పర్యటన చేసారు. ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ వార్డులో ప్రజలు పిర్యాదు మేరకు 24ఐ7 మంచి నీటి పనులు జరిగిన పలు చోట్ల మరమ్మతులు పనులు నిర్వహణ జరగలేదని వాటి వలన వాహదారులకు,పాదాచారులకు ఇబ్బంది వాతావరణం ఏర్పడుతుందని,పలు చోట్ల ఇబ్బందులు పై వచ్చిన పిర్యాదు మేరకు తక్షణమే సంబంధిత అధికారులతో సంప్రదించి వార్డులో పర్యటన చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా రోడ్లు మరమ్మత్తులు పనులు వేగవంతం చేయాలనీ అధికారులను గంకల కవిత అప్పారావు కోరారు. దీనిపై స్పందించిన అధికారులు ఈ వారంలో పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులకు వార్డ్ ప్రజల సమక్షంలో గంకల కవిత అప్పారావు అభినందనలు తెలిపారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు. వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల తక్షణమే చర్యలు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణం ఎప్పుడు సిపిఐ సూటి ప్రశ్న



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 5 వ వార్డు పరిధిలోగల నగరంపాలెం గ్రామంలో కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఉడినట్లు అయ్యిందని సిపిఐ నాయకులూ ఎద్దేవా చేసారు. పాడైన కల్వర్టు స్థానంలో కొత్త కల్వర్టు నిర్మాణం చెయ్యడంకోసమని అధికారులు పాత దానిని తొలిగించారని కానీ 20 రోజులు గడుస్తున్నా పనులు పూర్తి చెయ్యకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చుట్టు పక్కల ప్రజలు రాకపోకలు సాగించడానికి ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని సిపిఐ మధురవాడ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ జీవీఎంసీ అధికారులను డిమాండ్ చేశారు అలాగే ఈ విషయమై జీవీఎంసీ కమిషనర్ కు మెయిల్ ద్వారా పిర్యాదు చేస్తామని శనివారం తెలిపారు.

## మొదలైన చార్‌ధామ్ యాత్ర..

డోలి ముఖ్‌బా గ్రామంలో శుక్రవారం ఆర్మీ బ్యాండ్ మేళాలతో గంగోత్రి ధామ్‌కు బయలుదేరింది. ఈ సందర్భంగా గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు. డోలీపై పూలవాన కురిపిస్తూ గంగామాతకు వీడ్కోలు పలికారు. అనంతరం పల్లకీసేవతో ముఖ్‌బా నుంచి కాలినడకన గంగోత్రి హైవే చేరుకొని.. అక్కడి నుంచి భైరో వ్యాలీకి చేరుకున్నారు. అక్కడ విశ్రాంతి తీసుకొని శనివారం ఉదయం 8 గంటలకు ధామ్‌కు బయలుదేరింది. అక్షయ తృతీయ మధ్యాహ్నం 12.13 గంటలకు భక్తుల సందర్శనార్థం గంగోత్రి ధామ్ తలుపులు తెరిచారు.

## ఈ నెల 29న టీడీపీ అధ్వర్యంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశం

–అన్నవరం నుండి ద్వితీయ శ్రేణి నాయకులతో కార్యక్రమాలకు శ్రీకారం

– టిడిపి కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల



కాకినాడ, ఏప్రిల్ 21 : ఈ నెల 29వ తేదీన కాకినాడ పార్లమెంటు పరిధిలోని బీసీ నాయకులతో అఖిలపక్ష మహాసభను కాకినాడలోని సూర్యకళామందిరంలో జరుగుతుందని దీనికి ఐదు పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలోని బీసీ నేతలు, కాకినాడ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలకు చెందిన నేతలు పాల్గొంటారని కాకినాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ శుక్రవారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. అలాగే బీసీల సమస్యలపై లోతుగా చర్చించి, పలు తీర్మానాలు ఆమోదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ అఖిలపక్ష సమావేశానికి వైకాపా మినహా అన్ని పార్టీలకు ఆహ్వానం పంపుతున్నట్లు చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 1000 కిలోమీటర్లు పూర్తయిందని, తాను కూడా పలు పర్యా యాలు పాల్గొన్నానని వెల్లడించారు. యువగళం పాదయాత్రకు రెట్టించిన ఉత్సాహంతో ప్రజల నుంచి మద్దతు వస్తుందని, తిరిగి టిడిపిని రాష్ట్ర ప్రజలు అధికారంలోకి తీసుకురావాలనే దృఢనిశ్చ యంగా ఉన్నారన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలను కూర్చి తాను తెదేపా జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నాయని, అందర్నీ కలుపుకుంటు పార్టీని విజయపథంలో నడిపిస్తానని తెలిపారు. తన తండ్రి జ్యోతుల నెహ్రూ పేరు ప్రఖ్యాతులకు భంగం వాటిల్లనివ్వనని నవీన్ హామీ ఇచ్చారు. ప్రత్తిపాడు నియోజకవర్గ%శీ% అన్నవరం నుండి ద్వితీయ శ్రేణి టిడిపి కార్యకర్తలను, నాయకులను కలిసి కార్యక్రమాలను ప్రారంభించి తనను ఆశీర్వదించాలని కోరతానని నవీన్ చెప్పారు. ఈ కార్యక్రమానికి 22వ తేదీ నుండి శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు చప్పిడి వెంకటేశ్వరరావు, కోర్పు సాయి తేజ, తూము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మోదీ పర్యటన వేళ ఆత్మాహుతి దాడి బెదిరింపు లేఖ.. అప్రమత్తమైన అధికారులు

మంత్రి మురళీధరన్ కూడా అసలు మీడియాకు ఎలా లీక్ అయ్యిందని ఫైర్ అయ్యారు.

వాట్సాప్‌లో ప్రధాని భద్రతకు సంబంధించిన 49 పేజీల నివేదిక ఎలా లీక్ అయ్యి, వైరల్ అయ్యిందో ముఖ్యమంత్రి వివరించాలని మురళీధరన్ డిమాండ్ చేశారు. దీని అర్థం రాష్ట్ర హోంశాఖ కుదేలైందనే కదా అంటూ ఆగ్రహం వ్యకం చేశారు మంత్రి మురళీధరన్. ఇదిలా ఉండగా, బెదిరింపు లేఖలో పేరు, నెంబర్ ఉన్న కొచ్చి నివాసి ఎన్సేజే జానీని విచారించడం ప్రారంభించారు పోలీసులు. అతని చేతి వ్రాతతో సహా ప్రతిదాన్ని క్రాస్ చెక్ చేశారు.

ఈ లేఖ వెనుక.. చర్చికి సంబంధించి వారికి ఏవో కొన్ని సమస్యలు ఉండటంతో ఆప్రాంతానికి చెందిన వ్యక్తులెవరో ఇలా రాసినట్లు అనుమానిస్తున్నారు పోలీసులు. దీంతో కేరళ రాష్ట్రంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడమే గాక తిరువనంతపురం, కొచ్చి నగరాల్లో దాదాపు రెండు వేలమంది పోలీసులు మోహరించారు. మరోవైపు షెడ్యూల్ ప్రకారమే మోదీ కేరళలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొటారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ వెల్లడించారు.

## చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్

నిజస్వరూపం చూసేందుకు భక్తులు తరలి వస్తారని వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్తు దీపాలంకరణ, సూచక బోర్డులు పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జన సంచారం ఉన్న ప్రతి చోట తాగునీరుతో పాటు ఓఆర్ఎస్ ను అందించాలన్నారు. పారిశుధ్యం లోపించకుండా పారిశుద్ధ్య కార్మికులను షిఫ్ట్ ల వారిగా నియమించి వ్యర్థాలను ఎప్పటి కప్పుడే పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, కార్య నిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు

## నన్ను తగులబెట్టినా భయపడను.. బెదిరించినా వెనక్కు తగ్గేది లేదు

దేవుడిపై ప్రమాణం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. టీడీపీ నేతలు వస్తే కాణిపాకం ఆలయానికి వెళ్లి ప్రమాణం చేద్దామన్నారు నిరసన ప్రాంతానికి తాము చేరుకున్న సమయంలో దళిత నేతలను చంద్రబాబు వేలు చూపించి బెదిరించారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అల్లరి మూకలను తమ మీదకు ఉసిగొల్పారన్నారు. ఆ ప్రదేశంలో ఆపి రెచ్చగొట్టారని.. దళితులపై కారంచేడు, చుండూరు లాంటి మరో మారణహోమం సృష్టించాలనుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దళితుల పట్ల చంద్రబాబులో ఎప్పటికీ మార్పు రాదని.. పక్కా ప్లాన్ స్క్రిప్ట్ ప్రకారమే అల్లరి మూకలను ఇక్కడికి తీసుకువచ్చారని మంత్రి సురేష్ మండిపడ్డారు. రాళ్లు, జెండాలు, ఇనుప రాడ్లతో దాడి చేశారని.. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు రక్త గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, నారా లోకేష్ దళితులు ఏం పీకుతారని అసభ్య పదజాలంతో దూషించారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. దళితులకు అంగ, ఆర్థిక బలం లేకపోయినా, ఓటు బలం ఉందన్నారు. దళితులకు క్షమాపణ చెప్పాలని కోరడమే తప్పా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎన్ని బెదిరింపులకు పాల్పడినా వెనక్కు తగ్గేది లేదని.. తనను తగులబెట్టినా భయపడేదని లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. టీడీపీ దళిత నేతలను ఒక్కటే అడుతున్నా.. మనల్ని వాళ్లు ఆ మాటలు అనలేదా.. అని ఆదిమూలపు సురేష్ ప్రశ్నించారు. మార్గమధ్యంలో ఆగి రాళ్లు తెచ్చుకున్నారని.. ఎన్ఎస్జీ కమాండెంట్‌కు తగిలిన గాయాలు టీడీపీ కార్యకర్తలు వేసిన రాళ్ల వల్లే అని ఆరోపించారు. ఇక, దళితులకు చంద్రబాబు క్షమాపణలు చెప్పే వరకు నిరసనలు ఆగవబోవని స్పష్టం చేశారు. ఈ నిరసనలు ఒక్క యర్రగొండపాలెంతో ఆగవువని.. రాష్ట్రంలో ఉన్న ఏ ఎస్సీ నియోజకవర్గానికి వెళ్లినా నిరసన తెలియజేస్తామని ప్రకటించారు. ఇక, చంద్రబాబు తనపై నిరాధార ఆరోపణలు చేశారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. టీడీపీ నేతల కబ్జాలు రుజువు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు. చంద్రబాబు ఛాలెంజ్‌లకు కాలమే సమాధానం చెబుతుందన్నారు. యర్రగొండపాలెం అంటే వైసీపీకి కంచుకోట అని.. ఇక్కడ టీడీపీకి ఏ మాత్రం జనాదరణ లేదని అభిప్రాయపడ్డారు. ఈ దాడి ఘటనలపై పోలీసులు విచారణ చేపట్టాలని కోరారు. ఆ సమయంలో తాము అవేశ పడితే పరిస్థితి మరోలా ఉండేదని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. చంద్రబాబు రాకతో ప్రకృతి కూడా కంపించిందని వ్యాఖ్యానించారు. టీడీపీలో ఉన్న దళిత నేతలు ఈ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. రాళ్ల దాడి ఘటనకు పాల్పడ్డ బాధ్యులను గుర్తించామని.. వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

కాగా, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు యర్రగొండపాలెంలోని మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వైసీపీ శ్రేణులు, టీడీపీ శ్రేణులు ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకోవడంతో ఇద్దరు వైసీపీ కార్యకర్తలకు, చంద్రబాబుకు సెక్యూరిటీ అధికారికి గాయాలైన విషయం తెలిసిందే.

## ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటితే అప్డేట్ చేసుకోవాలి

– జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి.



విశాఖపట్నం : ఆధార్ కార్డు తీసుకుని 10 ఏళ్ళు దాటితే ఆధార్ కార్డు నవీకరణ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి అన్నారు. కలెక్టరేట్లో సమావేశ మందిరం నందు జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ రెండవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ఆధార్ కార్డు ద్వారా బ్యాంక్ ఖాతా, సిమ్ కార్డ్, వివిధ ఉపకార వేతనాలు, ఆదాయపు పన్ను, బ్యాంకు రుణాలు, ఒక దేశం ఒక రేషన్ కార్డు కింద దేశంలో ఎక్కడైనా సరుకులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నవీకరించిన ఆధార్తో పొందవచ్చని ఆధార్ కార్డులను అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. దీనికోసం ఏదైనా అడ్రస్ ప్రూఫ్, ఐడెంటిటీ ప్రూఫ్ తో దగ్గరలోని ఆధార్ కేంద్రం, మండల ప్రధాన కేంద్రము లోని సచివాలయం, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, వ్యక్తిగతంగా ఆన్లైన్ లో గాని అప్డేట్ చేయవచ్చని అన్నారు. జూన్ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్లో ఆధార్ అప్డేట్ ఉచితమని పేర్కొన్నారు. ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు నిండి ఈ పది సంవత్సరాల కాలంలో ఎప్పుడైనా అప్డేట్ చేసినట్లయితే అవసరం లేదని తెలిపారు . జిల్లాలో అప్ డేట్ చేయని వారు సుమారుగా 4 లక్షల జనాభా ఉన్నారని, వీరంతా అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అడ్రెస్ ప్రూఫ్ లేనట్లయితే వారి సచివాలయం లో 20/- చెల్లించి సర్టిఫికెట్ పొందవచ్చని తెలిపారు . ఆధార్ అప్ డేట్కు సంబంధించిన సమాచారం, వివరాలు కోరకు టోల్ ఫ్రీ నెంబర్ 1947, %ష్టవశ్రీజూఏబఱఱఖుఱ.అవ్.ఱఅ% వెబ్ సైట్ను వినియోగించుకోవాలని డిఆర్వో తెలిపారు. ఆధార్ కలిగిన ప్రతి చిన్నారి 5 మరియు 15సంవత్సరాలు వయస్సు రాగానే అప్డేట్ చేయాలని అన్నారు. శిశు ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని, బిడ్డ పుట్టిన వెంటనే సంబంధిత ఆసుపత్రిలో జనన ధ్రువీకరణ పత్రం పొందాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన పిల్లలకు పాఠశాల, కళాశాలల లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి ఆధార్ అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఆధార్ అప్డేట్ కొరకు ప్రతి ఒక్కరూ ఆథరైజ్డ్ ఆధార్ సెంటర్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. ఇంటి నుంచి ఆధార్ బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకునే వారికి ప్రత్యేక చార్జీలతో 700 /- మొదటి వ్యక్తికి, తదుపరి వ్యక్తులకు 350/- ఛార్జ్ చేయడం జరుగునని తెలిపారు. ఆధార్ సెంటర్లలో అధికంగా వసూళ్లు చేయకుండా చర్యలు తీసుకోవాలని, నిరంతరం తనిఖీలు చేపట్టాలని డిఆర్వో ఆదేశించారు. ఆధార్ నమోదు లో ఎవరైనా అనధికారికంగా, మోస పూరితంగా పుట్టిన తేది, పేరు మార్పు లు చేసినట్లయితే తమ దృష్టికి తేవాలన్నారు.

ఈ సమావేశంలో డిఎల్డీవో పూర్ణమా దేవి, జెడ్పి డిప్యూటీ సీఈవో సత్యనారాయణ, యూఐడిఏఐ రీజినల్ మేనేజర్ గిరిధర్, వైద్య ఆరోగ్య శాఖ, బ్యాంకింగ్, పోస్టల్, ఎడ్యుకేషన్, బిఎస్ ఎన్ ఎల్ తదితరులు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గొన్న హేమచంద్ నాయుడిని పరామర్శించిన మంత్రి అమర్నాధ్



పరవాడ:(విజయభాను న్యూస్) : ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమా దంలో గాయాలపాలైన జీవీఎంసి 85 వ వార్డు పరిధిలో ప్రముఖ విద్యాసంస్థ గొన్న ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ గొన్న హేమ చంద్ నాయుడును శనివారము రాష్ట్ర ఐటి శాఖామంత్రివర్యులు గుడివాడ అమర్నాధ్ పరా మర్శిం చారు. ఈ మేరకు శనివారం మంత్రి అమర్నాధ్ గొన్నవాని పాలెంలో గల హేమచంద్ నాయుడు స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కాసేపు పిచ్చాపాటి మాట్లాడి హేమచంద్ నాయుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# 9 లక్షలు నిధులతో పల్లవాని పాలెం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

## - ఎమ్మెల్యే అదీప్ రాజ్



సబ్బవరం (విజయభాను న్యూస్) : సబ్బవరం మండలం, గాలిభీమవరం పంచాయతీ పల్లవాని పాలెం గ్రామంలో శనివారం 99 లక్షల రూపాయలతో బీటీ రోడ్ శంకుస్థాపన చేయడం జరిగింది. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని బీటీ రోడ్డు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు తో పాటు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూరి కుమారి, రామునాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము, సీనియర్ నాయకులు సబ్బవరపు నారాయణ మూర్తి ,మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాలిసెట్టి సురేష్ రాజ్ స్థానిక సర్పంచ్ గొర్లి రాజేష్ నాయకులు వనం అచ్చం నాయుడు, కాపుసెట్టి శేషు బాబు,బోను నాయుడు, బలిరెడ్డి కనకరాజు,బుదిరెడ్ల కనకరాజు, బైలపుడి రామారావు, పల్ల కృష్ణ,కర్రీ శ్రీను,బంతికొల పద్మ ,విరోతి రామారావు,ఎడ్ల నాయుడు ,జెట్టి హేమంత్,నాయకులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాగర తీరంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్ధాలను తొలగించిన ఎస్ఓఎస్ విలేజ్ బాల బాలికలు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక ఎస్ ఓ ఎస్ విలేజ్ లో బాల బాలికలు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా నేరెళ్ళ వలస కాలనీ నుండి బీచ్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం సాగర తీరంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు.

సాగర్ తీరంలో ఉన్నవారికి అవగాహన కల్పిస్తూ డస్ట్ బిన్ వాడడం వలన ప్లాస్టిక్ నిషేధం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియ జేశారు

ప్రకృతి పై కనికరం లేకుండా సాగిస్తున్న విధ్వాంసాలను ఇకనైనా ఆపాలని ప్రతి ఒక్కరూ సహజ సిద్ధ నిలువలు వనరులు కాపాడాలని అలాగే పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఎస్ బాలభాలికల తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకుల్లో వియ్యపు చిన్నా దంపతులు



పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ మండలం రావాడ పంచాయతీ శివారు గొల్లగుంటగ్రామం లో పవిత్రమైన రంజాన్ పర్వదినం రోజున వియ్యపు చిన్నా సరోజిని దంపతులు (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు) మా ముస్లిం సోదర సోదరీ మణులు అందరితో సోదరభవానంగా మెలిగారు. అనంతరము ఇఫ్తార్ విందు లో పాల్గొని మా ముస్లిం సోదర సోదరీ మణులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలుతెలియ చేస్తూ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ ఇఫ్తారు విందు లో పాల్గొని ఇఫ్తారి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో షేక్ యాసిన్, షేక్ బషీర్, షేక్ ఖలీల్, షేక్ మదీనా, షేక్ అలీ, పాతరపల్లి రమణ, కారుకొండ పూర్ణ, గ్రామం లో ముస్లిమ్ సోదర సోదరీ మణులు అందరూ పాల్గొన్నారు.

# వాడవాడలా బీజేపి వాల్ రైటింగ్



గాజువాక (విజయభాను న్యూస్) : హైస్కూల్ రోడ్డులో గూటూరు శంకరరావు ఆద్వర్యంలో చినగంట్యాడలో ఎన్ ఎఫ్ డిబి మెంబరు సిరసపల్లి నూకరాజు ఆద్వర్యంలో పెదగంట్యాడలో బీజేపి నాయకులు ములకలపల్లి ప్రకాష్ ఆద్వర్యంలో ఆయా ప్రాంతాల్లో గల కార్యకర్తల ఇంటి గోడలపై బీజేపి వాల్ రైటింగ్ కార్యక్రమం ద్వారా " మరొక్క సారి మోదీ సర్కార్ " అని కమలం గుర్తు వేసారు. నియోజకవర్గంలో అన్ని బూత్ లలో ఈ విదంగా గోడలపై రాయునున్నట్లు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నరసింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారి శెట్టి వెంకటరమణ, గరికిన పైడిరాజు,నాగేశ్వరరావు, సత్య నారాయణ, సోమశేఖర్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల కనకరాజు ను అభినందించిన సీఐ లూధర్ బాబు



ములగాడ (విజయభాను న్యూస్) : ఇటీవల జరిగిన పరుగు పందెంలో ఆకుల కనకరాజు 65 ఏళ్లు వయసు పైబడిన సునాయ సంగా 10 కిలో మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాన్ని సాధించిన సందర్భంగా మల్కా పురం శాంతి భద్రతల విభాగం సిఐ బి.లూధర బాబు ఆయనకు అభినందినలు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



గాజువాక(విజయభాను న్యూస్ ): ఈద్గాలో రంజాన్ వేడుకలు భక్తి శ్రద్దలతో నిర్వహిం చారు. శనివారం పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి,గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి,మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ పాల్గొని ముస్లిం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాసనసభ్యులు నాగిరెడ్డి మాట్లాడుతూ నెల రోజులు కఠిన దీక్షలు పూర్తి చేసుకుని రంజాన్ పండుగ చేసుకువడం,శాంతి మార్గం,పేదవారికి సాయం చేయడం అల్లా మనకి చూపిన మార్గంఅని. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన శాంతితో ఉండటం పవిత్ర రంజాన్ విశిష్టత అల్లా అనుగ్రహముతో సుఖ సంతోషాలతో అల్లా దీవెనలు మీకు కలకాలం ఉండాలని కోరుకుంటూ ఈద్గా అభివృద్ధి కొరకు 45లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,74వ వార్డు కార్పొరేటర్ వంశీరెడ్డి మాట్లాడుతూ ముస్లిం ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోదరులకు ఈద్గా అభివృద్ధి పనులుకు ఎమ్మెల్యే నిధుల నుండీ 45 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఈద్గా అభివృద్ధికి కావల్సిన విధంగా పనులు పూర్తి చేశామని శాసన సభ్యులు సహకారం ఎల్లపుడు ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో 66వ వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ గౌస్,దుబాయ్ బాషా, ఇర్ఫాన్, లుక్మాన్,చోటు భాయ్, సర్దార్, మోతి,ఖాజా, షాహిద్ (బాబా), జలాల్,చాంద్ బాషా, ముస్లిం యువత,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సైబర్ నేరలా పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - మల్కాపురం సిఐ లూదార్ బాబు



ములగాడ (విజయభాను న్యూస్) : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మల్కాపురం సిఐ బి.లూధరబాబు హెచ్చ రించారు. శుక్రవారం జీవీఎంసీ 60 వ వార్డు పరిధి ఇందిరా కాలనీ 2 లో సైబర్ నేరలా పై అవగాహనా సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి లూదర్ బాబు మాట్లాడుతూ సైబర్ నేరాగాలు ఫోన్ ల ద్వారా ఓటీపీ లను చెప్పమని,మీరు లాటరీ గేకూచుకున్నారు అని ఎటిఎం పిన్ చెప్పమని రకరకాలుగా మోసాలకు పాల్పడతారని, అటువంటి కాల్స్ వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఎండాకాలం సెలవలకు వెళ్లే వారు,డాబాలపైన్ పడుకునే వారు,ఇంటికి జాగ్రత్తగా తలాలు వేసుకువాలని సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ ప్రతి నిధి అనపర్తి సైదా సుదర్శన్ ,అంగ వర్మ అధిక సంఖ్యలో మహిళలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కొత్తవలసలో ఘనంగా రంజాన్ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్

రాజాం (విజయభాను న్యూస్) : సత్కర్మలను ఎవరైతే ఆచరిస్తారో వారే సృష్టిలో శ్రేష్టులని, సాఫల్యం కలవారనీ కొత్తవలస ఎంపీయుపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు అన్నారు. రాజాం పురపాలక సంఘ పరిధిలో గల కొత్తవలస పాఠశాలలో నిర్వహించిన రంజాన్ వేడుకలకు ఆయన అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వానికి మంచిజరగాలన్న అల్లా దేవుని మార్గదర్శకమైన పంథా, మిక్కిలి ఆశయా లతో కూడుకున్నవని వివరిస్తూ అందరికీ రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో నివసిస్తున్న ముస్లిం దంపతులైన షేక్ రెహమాన్, సలీమ దంపతు లను శాలువా, జ్ఞాపికలతో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాలలో విద్యార్థులుగా ఉన్న రెహమాన్, సలీమ దంపతుల కుమారు లైన షేక్ మున్నాభాయ్, షేక్ తన్వీర్ లను కూడా బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాం జిఎంఆర్ విఎఫ్ ప్రతినిధులు లావేటి రాజు, పొట్నూరు గోవింద, దువ్వ వాసుదేవరావు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రధానో పాధ్యాయులు కుదమ తిరుమలరావు, ఉపాధ్యా యులు బి.వెంకట లక్ష్మి, బి.నాగేశ్వరరావు, ఎన్.టి.సురేష్ కుమార్, టి.గిరిజాకుమారి, ఎం.విజయలక్ష్మి పాల్గొనీ రంజాన్ ప్రాధాన్యతను వివరించారు. హాజరైన విద్యార్థులకు గ్రామవాసులకు మిఠాయిలను పంచిపెట్టారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించిన ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్

భీమునిపట్నం, (విజయభాను న్యూస్) : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా 10 వ తరగతి చదివిన పేద విద్యార్థినులకు ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమం ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి ప్రారంభించారు. ఈ కంప్యూటర్ శిక్షణా కేంద్రములో ఫండ మెంటల్స్, ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్, ఆపరేటింగ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్‌లు మరియు ఆన్‌లైన్ పరీక్షలు కొరకు ఉత్తమ అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థినులు 9643222666 నెంబర్ ను సంప్రదించ గలరని ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## పర్యావరణంపై సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల హానికరమైన ప్రభావాల గురించి అవగాహన

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : ఎర్త్ డే ని పురస్కరిం చుకుని విశాఖపట్నంలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సుస్థిరతను పెంపొందించడానికి మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని తగ్గించే దిశగా చురుకైన అడుగు వేశారు. విద్యార్థులు ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలకు మారాలని కోరుతూ పాఠశాల పరిసరాల్లోని దుకాణదారులకు 500 చేతితో తయారు చేసిన పేపర్ కవర్‌లను విజయవంతంగా పంపిణీ చేశారు. పర్యా వరణంపై సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి మరియు మరింత స్థిరమైన పద్ధతులను అవలంబించేలా ప్రజలను ప్రోత్సహించడానికి ఈ చొరవ చేపట్టరనిపర్యావరణ స్పృహ మరియు సుస్థిరతను పెంపొందించడానికి వారి కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా విద్యార్థులచే పేపర్ కవర్లు తయారు చేయబడ్డాయి. విద్యార్థులు కవర్‌లను రూపొందించడంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. విద్యార్థుల ప్రయత్నాలను దుకాణదారులు అభినందించారు మరియు ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పేపర్ కవర్లను ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల యాజ మాన్యం కూడా విద్యార్థుల పట్ల తన గర్వాన్ని వ్యక్తం చేసింది మరియు పచ్చదనం మరియు పరిశుభ్రమైన భవిష్యత్తు కోసం వారి ప్రయత్నాలను కొనసాగించమని వారిని ప్రోత్సహించింది. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజా మాట్లాడుతూ సుస్థిరత పట్ల, పర్యావరణంపై వారికి ఉన్న ప్రేమకు విద్యార్థుల చొరవ నిదర్శనమని, మంచిని సృష్టించే బాధ్యతను చేపట్టడం హర్షణీయమన్నారు. ప్రపంచం మరియు వారితో చేరడానికి ఇతరులను ప్రేరేపించడం పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు అందరికీ మంచి భవిష్యత్తును సృష్టించే దిశగా ఇలాంటి చర్యలు తీసుకోవడానికి ఈ చొర వ ఇతరులకు స్ఫూర్తినిస్తుందని పాఠశాల భావిస్తోందని అన్నారు.

## స్పోర్ట్స్ మీట్ లో ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ లో మూడవ స్థానం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య విద్యాలయం ఆధ్వర్యంలో 25 వ ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ మీట్ ఫర్ మెన్ 2023 కి సంబంధించిన నారాయణ డెంటల్ కళాశాలలో నిర్వహించారు. ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు టేబుల్ టెన్నిస్ క్రీడలో మూడో స్థానం వచ్చిందని ప్రిన్సిపల్ డాక్టర్ రాధా మాదబ్ త్రిపాటి తెలియ జేశారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ కళాశాల సీఈఓ నిరంజన్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ వంశీ కృష్ణారెడ్డి ఫిజికల్ డైరెక్టర్ గున్నాజీలు అభినందించారు.

విజయభాను

## సంపాదకీయం

### చారిత్రిక సాక్ష్యం... ఆవిష్కరణలు

శబ్దాన్ని కాలంతో మేళవించి, వినసొంపుగా మార్చే విలక్షణ ప్రక్రియ సంగీతం. ఇది విశ్వమంతా వ్యాపించి వుంది. ప్రకృతిలో మిళితమై... జీవన గమనంలో భాగమై-మనిషినీ, మనసును రంజింపచేయగల సుప్రసిద్ధ చతుష్షష్టి కళలలో సంగీతం ఒకటి. ఆదిమ కాలంలో భాష కంటే సంగీతమే ముందు పుట్టి వుంటుంది. మౌఖిక సంకేతాల ద్వారానే ఒకరి నుంచి మరొకరికి చేరి వుంటుంది. ఎలా చేరినా... పసితనం నుంచి ముదిమి వరకూ అందరినీ పరవశులను చేస్తూనే వుంది. 'శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణి:' అన్నారు. శిశువులు, పశువులు, పాములు వశులగుదురు గానమునకు వసుధను నిజమే- అని అనేక శాస్త్ర పరిశోధనలు ధ్రువీకరిస్తున్నాయి. సంగీతానికి ప్రాథమిక లక్షణాలు శృతి, రాగం, తాళం, పల్లవి. 'పల్లవించవా నా గొంతులో/ పల్లవి కావా నా పాటలో' అంటాడో సినీ కవి. ఈ సంగీత సాహిత్యాల మేళవింపు ప్రజలను చేరడానికి ఇప్పుడైతే.. ఎన్నో పరికరాలు, వాయిద్యాలు, మాధ్యమాలు, సాంకేతికత అందుబాటులో వున్నాయి. రకరకాల పద్ధతుల్లో సంగీతాన్ని రికార్డు చేయడానికి ఆధునిక పరికరాలతో కూడిన ప్రత్యేకమైన థియేటర్లు ఇప్పుడు అందుబాటులో వున్నాయి. గాత్రాన్ని, సంగీతాన్ని అనుసంధానించడానికీ వెసులుబాటు వుంది. అంతే కాదు... ఎన్నో కేసులలో ఆడియో టేపులు కీలకమైన సాక్ష్యాధారాలుగా నిలిచిన సందర్భాలూ వున్నాయి. వీటన్నింటికీ మూలం శబ్దాన్ని రికార్డు చేసే ప్రక్రియ.

నేడు చాలా సులభంగా మనకు నచ్చిన ధ్వనిని రికార్డు చేయగలుగుతున్నాం. దీనికి అనేక పరికరాలు అందుబాటులో వున్నాయి. గతంలో టేప్‌రికార్డర్, వాయిస్ రికార్డర్లతో మాటలను, పాటలను రికార్డు చేసేవాళ్లం. ఇప్పుడైతే మొబైల్ ఫోన్ అన్ని కొరతలనూ తీర్చేస్తోంది. అయితే, ధ్వనిని మొదట్లో ఎలా రికార్డు చేసేవారో తెలుసుకుంటే ఆశ్చర్యపోక తప్పదు. 163 ఏళ్ల క్రితం- 1860 ఏప్రిల్ 9న ధ్వని యంత్రంతో మొట్టమొదటిగా ఫ్రెంచ్ జానపద పాట అయిన 'ఔ క్లెయిర్ డి లా లూన్' నుంచి ఒక స్నిప్పెట్‌ని రికార్డు చేశారు. ఎడ్వర్డ్ లియోన్ స్కాట్ డి మార్టిన్‌విల్లే 'ఫోనాటోగ్రాఫ్' అనే ధ్వనిని రికార్డు చేసే పరికరంతో ఈ ఘనత సాధించాడు. ఇది పొగతో నల్లబడిన కాగితంపై ధ్వని తరంగాలను గుర్తించడం ద్వారా పనిచేసింది. అయితే, ఈ పరికరాన్ని మార్టిన్‌విల్లే 1857లో రూపొందించడంతో పాటు, దీనిపై పేటెంట్ కూడా పొందాడు. ఈయన రికార్డు చేసిన ఫోనాటోగ్రామ్‌లను 20 ఏళ్ల తర్వాత తిరిగి ప్లే చేస్తారని కూడా అప్పుడు ఆయన ఊహించలేదు. ఆ పనిని 1877లో థామస్ ఎడిసన్ ఫోనోగ్రామ్ ద్వారా సాధించాడు. అలా ఎప్పటికప్పుడు సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించుకుంటూ నేటి ఆధునీకతను అందిపుచ్చుకుంది. రికార్డింగ్ మాధ్యమం నిరంతరం మారుతూ వుండవచ్చు. పాటలు, మాటలను రికార్డు చేయడమే కాకుండా, రహస్యంగా రికార్డు చేయగలుగుతున్న అనేక పరికరాలకు, యాప్‌లకు మాతృక ఫోనాటోగ్రాఫ్ అనే చెప్పాలి.

చరిత్ర గమనాన్ని పరిశీలించినప్పుడు-ఏ విజ్ఞానమైనా చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తుందని నిరూపితమైంది. అదొక సాంకేతిక పరికరం కావొచ్చు... పుస్తకం కావొచ్చు. లేదా రకరకాల ఆడియో, వీడియో ఫార్మాట్లలో వున్న రికార్డులు కావొచ్చు. ఇవేమీ మార్చేస్తే మారిపోయేవి కావు. రావణుడు పుష్పక విమానంలో తిరిగినట్లు రామాయణంలో వుందని కొందరు చెపుతారు. కానీ, ఈ విమానాన్ని కనిపెట్టింది 1905లో రైట్ బ్రదర్స్ అనే విషయం ప్రపంచ చరిత్ర చెప్పే సాక్ష్యం. చింపేస్తే చిరిగిపోవడానికి అది ఒట్టి కాగితం కాదు. చరిత్రలో నమోదు చేయబడిన చారిత్రక ఆవిష్కరణ అది. నేడు మనం అనుభవిస్తున్న సాంకేతికత అంతా ప్రాథమిక స్థాయి నుంచి ఆవిష్కరించినవే. రేడియో, టీవీ, ఇంటర్నెట్, కంప్యూటర్ నుంచి నేటి ఆర్టిఫీషియల్ ఇంటెలింట్ వరకు అన్నీ మొదట ప్రాథమికంగా రూపొందినవే. ఫోనాటోగ్రాఫ్ కూడా అనేక ప్రయత్నాల తర్వాత ఒక ధ్వనిని రికార్డు చేయగలిగింది. ఇప్పుడు అదే ధ్వనిని ఎన్ని రకాలుగా ఉపయోగిస్తున్నామో, రికార్డు చేస్తున్నామో తెలిసిందే. 'విజేతలు మనకన్నా వేరే విభిన్నమైన పనులు చేయరు. మనం చేసే పనులనే విభిన్నంగా చేస్తారు' అంటారు 'యు కెన్ విన్' గ్రంథ రచయిత శివ్ ఖెరా. చరిత్రలో లిఖించబడిన ఈ ఆవిష్కరణలు యువతకు స్ఫూర్తినిస్తాయి. ఆవిష్కర్తలుగా విజేతలను తయారు చేస్తాయి. చరిత్రను తుడిచేయాలను కుంటే...అది ఎక్కడోక చోట, ఏదోక రూపంలో మళ్లీ మళ్లీ ఆవిష్కృతం అవుతూనే వుంటుంది.

# జర్నలిస్టులకు సత్కారం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : సమాజంలో ఉపాధ్యాయులు, పాత్రికేయుల పాత్ర కీలకమైనదని శ్రీశారదాపీఠం ఉత్తర పీఠాధిపతి శ్రీస్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. శనివారం ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో జరిగిన వాస్తవం మాసపత్రిక వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. వివిధ అంశాల పట్ల అవగాహన, సామాజిక దృక్పదాన్ని ఉపాధ్యాయులు, పాత్రికేయుల వద్ద నుండి అలవర్చుకోవచ్చని శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. వాస్తవం మాసపత్రిక సంపాదకులు తిర్లంగి హరి మాట్లాడుతూ 2010లో స్థాపించిన పత్రిక అంచలంచెలుగా విలువలతో అందిస్తున్న వైనాన్ని తెలియజేశారు. ప్రతిఏటా వాస్తవం పత్రిక ద్వారా ఉగాది పురస్కారాలను ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులకు, వివిధ రంగాల్లో ప్రముఖులను సత్కరించారు. సీనియర్ జర్నలిస్టులు డాక్టర్.ఎం.ఆర్.ఎన్.వర్మ, కె. రామచంద్రరావు, ఎన్. నాగేశ్వరరావు, డి. హరనాథ్, కాకర్ల చక్రవర్తి, ఎన్. హేమసుందర్, కిల్లి ప్రకాష్ తదితరులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామి చేతుల మీదుగా సత్కారం పొందారు. ఈ కార్యక్రమంలో ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్, ప్రముఖ జ్యోతిష్యులు ఉమేష్ చంద్ర రాయగురువు,సీనియర్ జర్నలిస్టులు డాక్టర్.ఎం, ఆర్. ఎన్ వర్మ, కె.రామచంద్రరావు, ఎన్. నాగేశ్వరరావు తదితరులు ప్రసంగిస్తూ వాస్తవం పత్రిక మరింతగా ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తూ పత్రిక సంపాదకులు తిర్లంగి హరికి శుభాకాంక్షలు తెలిపారు.

# సిరులొలికించే సింహాద్రినాథుడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అతిప్రాచీనమైన నారసింహ పుణ్యక్షేత్రం సింహాచలం. విశాఖపట్నానికి 16కి.మీ. దూరంలో సముద్ర మట్టానికి 800 అడుగుల ఎత్తున ఓ పెద్ద కొండపై వరహ నరసింహస్వామి ఆలయం వెలసింది. ఏడాదిలో 364 రోజులు స్వామి మూర్తి పూర్తిగా చందనంతో కప్పబడి లింగాకార రూపంలో దర్శనమిస్తుంది. వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రం నిజరూపంలో స్వామి భక్తులకు దర్శనమిస్తారు. దీనినే చందన యాత్ర అంటారు. దక్షిణ భారతదేశంలో అతి పెద్ద ఆలయాల్లో ఇదొకటి. ఆలయం వరకు నిర్మించిన ఘాటరోడ్డు అవాస, జీడిమామిడి తోటల మధ్యగా పోతుంది. సందర ప్రకృతి దృశ్యాలతో ఈ క్షేత్రం మనసుకు హాయి గొలుపుతుంది. కొండ ఎక్కేందుకు మెట్లదారి కూడా ఉంది. పర్వతం ఎక్కుతుంటే క్రమంగా గంగాధర, గోదావరి ధార, కూర్మధార, ఆకాశధార తదితర ధారలు కనిపిస్తాయి. ఇవన్నీ స్నానానికి అనుకూలంగా ఉంటాయి. పూర్వం హిరణ్య కశిపుణ్ణి సంహరించిన తరువాత ప్రహ్లాదునిచే ఈ స్వామిని ఇక్కడ ప్రతిష్ఠించినట్టు ఇతిహాసం పేర్కొంటోంది. ఇక్కడి ప్రధాన దైవం విష్ణువు. క్షేత్ర పాలకుడు ఈశ్వరుడు. అత్యంత పురాతనమైన ఈ క్షేత్రంలో 500 శిలా శాసనాలు లభించాయి. ఇందులో ఎక్కువ భాగం 11వ శతాబ్దానికి చెందినవి. 9వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలవల్ల తెలుస్తోంది. ఆయాకాలాల్లో ఈ ఆలయాన్ని పునరుద్ధరిస్తూ వచ్చిన రాజులలో కులోత్తుంగం చోళుడు (11వ శతాబ్దం), కోణార్క దేవాలయాన్ని నిర్మించిన తూర్పు గంగరాజు నరసింహదేవుడు (13వ శతాబ్దం), విజయనగర సామ్రాజ్య సార్వభౌముడు, శ్రీకృష్ణదేవరాయలు, అలాగే పూసపాటి వంశీయులైన విజయనగర రాజులు ఉన్నారు. ఈ ఆలయంలో గర్భ గృహం, ముఖమండపం, ఆస్థాన మండపం, కళ్యాణ మండపం, అమ్మవారి గుడి ఉన్నాయి. ఈ దేవాలయం శిల్పకళా సంపదకు ప్రసిద్ధి. ప్రధాన ఆలయాన్ని దక్షిణ దేశ శిల్ప వాస్తుశాస్త్ర ప్రకారం నిర్మించారు. ముఖ మండపాన్ని ఓఢ్ర పద్ధతిలో నిర్మాణం చేసారు. గర్భాలయంపై విమానాన్ని ద్రావిడ పద్ధతిలో నిర్మించారు. ఈ దేవాలయంలోని స్తంభాలు శిల్ప సౌందర్యానికి నామాంతరంగా నిలుస్తాయి. ఒక్కో స్తంభాన్ని మలచడానికి ఒక్కో ప్రత్యేక పద్ధతిని అవలంభించినట్టు స్పష్టమవుతుంది. కొన్ని స్తంభాలపై నాగబంధం, కొన్నింటిపై



స్త్రీ విగ్రహాలు దర్శనమిస్తాయి. గర్భాలయం చుట్టూ విష్ణు అవతారాలను చెక్కారు. కొన్ని శృంగార దృశ్యాలు కూడా ఉన్నాయి. గుడి ముఖ మండపంలో ఓ స్తంభం ఉంది. దీన్ని కప్పస్తంభమని పిలుస్తారు. దీన్ని కౌగలించుకుంటే సంతాన సౌభాగ్యం కలాగుతుందని, అనుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఇక మండపంలో పలు స్తంభాలపై అలసా కన్యల విగ్రహాలను అందంగా తీర్చిదిద్దారు. ఈస్వామికి ఎన్నో విలువైన ఆభరణాలున్నాయి. సింహాచలం కొండ దిగువున స్వామి వారి పుష్కరిణి ఉంది. ప్రతి ఏటా పుష్యబహుళ అమావాస్య రోజున స్వామి తన దేవేరుల సమేతంగా కొండ దిగి వచ్చి పుష్కరిణిలో ఉన్న భైరవస్వామిని దర్శించి తిరిగి కొండకు చేరుకుంటారని స్థల పురాణం వల్ల తెలుస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఈ క్షేత్రానికి వచ్చి మొక్కుబడులు తీర్చుకుంటారు. ప్రతిరోజు 5వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని ఉచితంగా సమకూర్చేందుకు ఆలయ నిబంధనలు అనుమతిస్తున్నాయి. భక్తులు ప్రతిరోజు 3 నుంచి 10వేల మంది వరకు వస్తుంటారని ఆలయ అధికారులు చెబుతారు. ఈ ఆలయానికి ఏటా రూ. 40 కోట్ల ఆదాయం సమకూరుతోంది. ఈ క్షేత్రానికి విజయనగరం పూసపాటి వంశీయులైన రాజులు 11, 200 ఎకరాలను ఉదారంగా సమర్పించడం గొప్ప విశేషంగా చెబుతారు. కొండ మీద గల గజపతి సత్రంలో 48 గదులున్నాయి. 8 కాటేజీలున్నాయి. కొండ కింద గల నారసింహ సదన్‌లో 68 గదులు, అలాగే టి.టి.డి నిర్మించిన సత్రంలో 12 గదులున్నాయి. పుష్కరిణి సత్రంలో 40 గదులున్నాయి.

## సమయం

### ఆశల పల్లకి

ఆ, క్షణంకై - ఆ, ఒక్క క్షణంకై;
ఈ క్షణాలు - ఈ అన్వేషణ
ఈ ఆరాటం - ఈ ఆర్భాటం
నిండు నూరేళ్ల జీవితం కావాలని
ఆ కాంక్ష - ఆ కాంక్ష - ఆ కాంక్ష
ఎక్కడున్నదో! నా పిట్టా!
ఎక్కడున్నదో ! నా గుట్టా! అని
వేదికి, వేదికి, వేదికి ఎన్నుకున్నా!
వివాహ మహోత్సవం ఏర్పాట్లు చేసుకున్నా! ... ॥ఈ క్షణం॥
బందు మిత్రులను - ఆడపడ్చులను
ఆహ్వానించుకున్నా!
తోటి పెళ్లి తతంగాలు జరుపుకున్నా!
వేది పండితుతుల శోత్రాలతో,
మంగళ వాయుద్యాలతో,
అక్షింతాల - ఆశ్వీరవాదాలతో,
మూడుముళ్లు కట్టా! ... ॥ ఆ క్షణం॥
పసుపుబొత్తుల - బ్రహ్మముడులతో
అగ్నిసాక్షిగా ఉండాలని
- అగ్నిహోమము చుట్టూ;
చిలకట్టు కట్టె చిలక - చిటికిన వ్రేళ్లు పట్టుకొని
ఏడడుగులు నడ్చుకున్నా!
ముత్యాల తలంబ్రాల ముచ్చట్లు జరుపుకొన్నా!
ఆశల పల్లకి ఎక్కి ఊరేగించుకున్నా!
...॥ఆ క్షణం॥

రచయిత
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : వైశాఖం, తిథి : తదియ, ఉ. 8.15, రోహిణిరా. 12.53, వ.సా. 4.33ల 6.13


ఆదివారం 23-04-2023

a **మేషం** : చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది.ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్త మలుపు తిరుగుతాయి. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ యత్నం ఫలిస్తుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. b **వృషభం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. C **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. d **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది. e **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. f **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అను కూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. g **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. h **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్క దారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. i **ధనుస్సు** : దంప తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ అంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది. j **మకరం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిర చరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. k **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికంఅవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. L **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీతవృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీనజాతివాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రితరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తి గలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్నవాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరింపచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్నవాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా -సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ- భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది. వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి. మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసినవాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసేవాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.



# బొద్దాంలో మా నమ్మకం నువ్వే జగన్



బొద్దాంలో మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహిస్తున్న టీటీడీ చైర్మన్ తదితరులు

రాజాం (విజయభాను న్యూస్) : మండలంలో బొద్దాం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు , శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, నియోజకవర్గ పరిశీలకులు పేడాడ తిలక్ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించి సర్వేచేశారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఎవరికీ సాధ్యంకాదని వెల్లడించారు. టీడీపీని నమ్మి ఓట్లు వేస్తే కోట్లాదిమందికి అందు తున్న సంక్షేమం పూర్తిగా కనుమరు గౌతుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో శ్రీకాకుళం జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావు, రాజాం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ నక్క వర్షిణి, సర్పంచ్ నక్క తవిటమ్మ, జెడ్పీటీసీ బండి నర్సింహులు, రాజాం మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు




రాజాం (విజయభాను న్యూస్) : అభివృద్ధి పేరుతో జరుగు తున్న పర్యావరణ విధ్వంసం కారణంగా భూమి కలుషితం అవుతుందని దీనిని అరికట్టకపోతే మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతుందని కొత్తవలస ఎంపియుపి పాఠశాల ప్రధానో పాధ్యాయులు కుదమ తిరుమలరావు అన్నారు. రాజాం జి.ఎం.ఆర్.వి.ఎఫ్. ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కె.జయకుమార్, అసోసియేట్ మేనేజర్ వై.సాయికిషోర్ నిర్దేశాలతో కొత్తవలసలో నిర్వహించిన ప్రపంచ ధరిత్రి దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ పారిశ్రామిక కాలుష్యం, రసాయన ఎరువుల వినియోగం, పరిశ్రమల వాహనాల వల్ల బయటకు వెదజల్లబడే కార్బన్ వంటి కాలుష్య కారకాల వల్ల భూతాపం పెరిగిపోయి, జీవవైవిధ్యం దెబ్బతింటుం దని, అందువల్ల భూమిని రక్షించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో గ్రామవీధులందు ధరిత్రి దినోత్సవ ర్యాలీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు బొల్లా వెంకటలక్ష్మి, బలివాడ నాగేశ్వరరావు, నల్ల తిరుమల సురేష్ కుమార్, టంకాల గిరిజా కుమారి పాల్గొని ధరిత్రీ దినోత్సవ ఆవశ్యకతను వివరించారు.

# చంద్రబాబు ప్రజాదరణ చూసి

## వైసీపీలో ఒణుకు మొదలైంది : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ పై మంత్రి ఆదిమూలపు సురేష్ కనుసన్నల్లో కాన్వాయ్ పై వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడికి తెగబడటం హేయమైన చర్య ఇలాంటి దుశ్చర్యలను ఖండిస్తున్నామని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు,పురపాలక శాఖ మంత్రి ఆది మూలపు సురేశ్ చంద్రబాబు ప్రజా దరణ చూసి ఓర్వలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు,మంత్రి సురేష్ దళితుల కోసం పోరాడుతున్నానని ఇప్పుడు అంట న్నారు. మంత్రి సురేష్ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులపై ఏనాడూ స్పందించ లేదన్నారు. అప్రజాస్వామ్య బద్ధంగా జగన్ మోహన్ రెడ్డి బాటలో నడుస్తున్న మంత్రి సురేష్ ను కోండ్రు హెచ్చరించారు, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ,వైసీపీ నాయకులు దేనికోసం ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారిపై దాడులకు తెగబడతారు?,27 పథకాలు తీసినందుకా?,డాక్టర్ సుధాకర్ నుండి సుబ్రమణ్యం వరకు దళితుల్ని చంపినందుకా?, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి నందుకా?,అంబేద్కర్ వర్సిటీ విద్యానిధి పేరు మార్చినందుకా? అని కోండ్రు మురళీ మోహన్ సూటిగా మంత్రి సురేష్ ను ప్రశ్నించారు, ప్రజలగొంతు నొక్కెందుకు అప్రజాస్వామ్య బద్ధంగా జగన్ మోహన్ రెడ్డి బాటలో నడుస్తున్న మంత్రి ఆదిమూలపు.సురేష్ మంత్రి పదవి రాజీనామా చెయ్యలని కోండ్రు మురళీమోహన్ డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో నీకు డిపాజిట్లు కూడా రావని మంత్రి ని కోండ్రు హెచ్చరించారు.

భవిష్యత్తులో వైసీపీ ప్రభుత్వం కు ప్రజలు బద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, దళితులకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని,ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి రాష్ట్రానికి స్వర్ణయుగం తెస్తామని మాజీ మంత్రి కోండ్రు అన్నారు.

# బాధితుని కొట్టడం పై తీవ్రంగా ఖండిస్తున్నాం (హ్యూమన్ రైట్స్ కార్యదర్శి)



భీమునిపట్నం, విజయబాను న్యూస్ : పద్మశాలి సేవా సంఘం నుంచి తప్పు లేకుండా బాధితుడు గిడుతూరి శ్రీను ను వెలివేయడమే కాకుండా బాధితుని కొట్టడం ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ అన్నారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న ఆయన బాధితుని ని వాస స్థలం కు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 15 ప్రకారం ఎవరికి వారే స్వేచ్ఛగా ఉండే హక్కు వారికి ఉంటుందనీ దానికి వ్యతిరేకించే హక్కు ఎవరికీ లేదనీ కులం, మతం పేరుతో ఒక మనిషి ని ఎవరైనా మనిషిని దూషించకూడదనీ అలా ఎవరైనా దూషిస్తే ఆ విషయం మానవహక్కుల కమీషన్ కు ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందనీ అన్నారు. మానవహక్కుల కమీషన్ నిజనిజాలు తెలుసుకుని బాధితులకు న్యాయం చేస్తుందనీ చెప్పారు. బాధితుని తరుపున అండగా ఉండి ఈ విషయం మానవహక్కుల కమీషన్ ద్వారా తగు న్యాయం చేస్తామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

**చర్యలు తీసుకోవాలి టిడిపి నాయకులు :** గిడుతూరి శ్రీనివాస్ పై చేయి చేసుకోవడం అమానుషమనీ అందుకు తీవ్రంగా ఖండిస్తున్నామనీ జివిఎంసి 1 వ వార్డు టిడిపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ మాట్లాడుతూ గిడుతూరి శ్రీను కేవలం అమ్మవారి హుండి డబ్బులుతో అమ్మవారి ఆలయంనకు లైట్లు వేయాలని చెప్పడం తో పద్మశాలి సేవాసంఘం అధ్యక్షుడు కొప్పల రమేష్ బాధితునిపై చేయి చేసుకోవడం పై తీవ్రంగా ఖఃడిస్తున్నట్లు చెప్పారు. వాళ్ళ ఆగ డాలు కట్టి పెట్టాలనీ చెప్పారు. టిడిపి రాష్ట్ర యువ నాయకులు వానపిల్లి సత్య మాట్లాడుతూ టీడీపీ నాయకులు పై దౌర్జన్యం చేసే వైకాపా నాయకులు ఆగడాలు మరీ మితిమీరిపోతున్నాయనీ చెప్పారు. ఈ విషయం పై పోలీసులుకు ఫిర్యాదు చేయనున్నామనీ చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బడిగంట నీలకంతం, మహేష్, పిళ్ళా రాజేష్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భీమిలిలో ఘనంగా రంజాన్ వేడుకలు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీవీఎంసీ భీమిలి జోన్ మూడవ వార్డ్ లో రంజాన్ సందర్భంగా జామియా మసీద్ ను అలంకరణ చేసి ముస్లిం సోదరులు ఎంతో భక్తితో స్థానిక మినీ స్టేడియం పక్కన ఉన్న ఈద్ గా మైదానం లో మత గురువు మహమ్మద్ నసీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ప్రార్ధనలు చేసి ఒకరినొకరు అలింగనం చేసుకొని శు భాకాంక్షలు చెప్పుకున్నారు. సంఘం పెద్ద లు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులంతా 40 రోజులు పాటు ఉపవాస దీక్షలు చేసి నేడు విరమిస్తారని ప్రతి ముస్లిం సోదరులు తమకు ఆదాయంలో రెండున్నర శాతం పేద ప్రజలకు ఆహార వస్తు రూపేనా అంద చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు షేక్ అన్వర్ హుస్సేన్, షేక్ అబ్దుల్ నయీమ్, షేక్ అబ్దుల్ మతీన్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభం కేజీబీవీ లోఎర్త్ డే వేడుకలు




భీమునిపట్నం :విజయబాను న్యూస్ కేజీబీవీ పద్మనాభంలో ఎర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ధరిత్రీ దినోత్సవం మనకు మిగతా దేశాలకంటే భారతీ యులకు భూమితో ఉన్న అనుబంధం చాలా ఎక్కువ మన సంస్కృతి మనకు నేర్పింది పర్యావరణ పరిరక్షణే. మన భూగోళాన్ని కాపాడుకోవడం కోసం చర్యలు చేపడదాం.ఈ సందర్భంగా విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు భూమిని రక్షించండి దేశాన్ని రక్షించండి అని నినాదాలు చేశారు ఈ విశ్వంలో భూమి అనే ఒకే ఒక గ్రహం ఉంది కాబట్టి మన గ్రహాన్ని భవిష్యత్తు తరానికి కాపాడండి. గ్లోబల్ వార్మింగ్ భారీ గుండె తరంగాలు కాలుష్యం మరియు అటవీ నిర్మూలన కారణంగా సంభవిస్తాయి కాబట్టి అందరూ చేతులు కలపండి మొక్కలు నాటండి మన భూమిని రక్షించండి మరియు ఈ వేడి తరంగాలు మరియు గ్లోబల్ వార్మింగ్ నుండి మనల్ని మనం రక్షించుకోండి. ఇందులో కె జీ బి వి ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ. కె, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ఆర్థిక అభివృద్ధి..

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి..



అల్లూరిజిల్లా. విజయభాను న్యూస్ పాడేరు.. : వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రభుత్వం మహిళల పక్షాన్న నిలుస్తుందని ప్రతి సంక్షేమ పథకాన్ని వాళ్ళ పేరు మీదే అందించడం జరుగుతుందని అన్నారు. సమాజంలో సగమైన మహిళల ఆర్థిక అభివృద్ధితోనే ఈ సమాజం అభివృద్ధి సాధ్యం అనే విషయాన్ని ఈ ప్రభుత్వం బలంగా నమ్ముతుందని అన్నారు. జి.మాడుగుల మండలం వంజరి గ్రామ సచివాలయం-1 పరిధిలో గొప్పులపాలెం, కృష్ణాపురం , పినకిల్తరి , ముక్కాయిపుట్టు గడప గడపకూ మన ప్రభుత్వం- జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై గడపగడపకు వెళుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 146 గడపలను సందర్శించారు. ముందుగా ప్రభుత్వం సంక్షేమ పథకాల పొందుతున్న లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి ప్రభుత్వ పాలన పైనా, పథకాల అమలపైనా ఆరా తీశారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి మేనిఫెస్టోలో చెప్పిన 98.04 హామీలను నెరవేర్చడం జరిగిందని చెప్పారు. ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా ఎవ్వరి హామీలను కూడా నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో విశేష ఆధారం లభిస్తుందని ఆ విషయం మా నమ్మకం నువ్వే జగన్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాము ఇంటింటికి తిరుగుతున్న సందర్భంగా స్పష్టంగా అర్థం అవుతుంది అని చెప్పారు. ప్రతి గడపలోనూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్ర రవిని,ఎంపీటీసీ వంతల మధు వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు నూర్మని మత్యకొండంనాయుడు మండల సచివాలయం కన్వీనర్ వంతల కళ్యాణ్,జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ,సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మణ్ పడాల్,యువజన నాయకులు వంజరి శ్రీనివాస్ నాయుడు సచివాలయం కన్వీనర్ కొండపల్లి రాజుప్రవీణ్ సాయి వంతల అచ్చిబాబు వార్డు మెంబర్ జగ్గందొర భీమన్నా సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'వాసవి' స్ఫూర్తిదాయక సేవలు అభినందనీయం

## వాసవి అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ పేర్ల మహేష్




విశాఖపట్నం, విజయభాను న్యూస్ : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ పేర్ల మహేష్ అన్నారు. శనివారం రైల్వే న్యూ కాలనీ సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి201ఏ మొదటి క్యాబినెట్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమందిలో స్ఫూర్తిని నింపాయని కొనియాడారు. ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా నిర్వరామంగా పలు కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని చెప్పారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి201ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తరుపున చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అనూహ్యస్పందన వస్తుందన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందనే మరిన్ని కార్యక్రమాల శ్రీకారానికి నాంది పలుకుతుందని తెలిపారు. ఇటీవల విశాఖ కూడా చిల్డ్రన్ థియేటర్లో ఆదిదంపతుల షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. భారీ ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని తెలిపారు. అలాగే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విశాఖలోని పలు ప్రాంతాలలో నిర్విరామంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అనంతరం శ్రేయోభిలాషి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ కింద పలువురుకు ముఖ్య అతిథి చేతుల మీదుగా లోన్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ ఎస్.మహేశ్వర రావు, డిస్ట్రిక్ట్

# న్యాయపోరాటంతో ఆస్తులు కాపాడుకుంటాం : సి.బి.సి.ఎన్.సి ప్రతినిధులు



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : సి.బి.సి. ఎన్.ఎస్ కి చెందిన అత్యంత విలువైన భూమిని కొందరు రాజకీయ నేతలు, వ్యాపారులు దొడ్డిదారిన కైవసం చేసుకోవడం పట్ల సి. బి. సి.ఎన్.సి ట్రస్ట్ కు చెందిన ప్రతినిధులు విస్మయం వ్యక్తం చేశారు. విశాఖ నగరంలో అత్యంత విలువైన తమ ట్రస్టుకు చెందిన స్థలములో ఎం వి వి పీక్ పేరుతో బహుళ అంతస్తుల నిర్మాణాన్ని కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించారు. నగరంలోని బీచ్ రోడ్డులో గల అంబికా సీ గ్రీన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ ట్రస్ట్ ప్రతినిధులు రెవరెండ్ డాక్టర్ అద్దూరి ప్రసన్న కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ డేవిడ్ మాట్లాడారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో తమ ట్రస్టుకు ఎంతో విలువైన ఆస్తులు ఉన్నాయని చెప్పారు. కొంతమంది స్వార్థపరులు తమ స్వప్రయోజనాల కోసం ట్రస్ట్ కు చెందిన ఆస్తులను నియమ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతున్నారని మండిపడ్డారు. ట్రస్ట్ బైలాస్ ప్రకారం ట్రస్టుకు చెందిన భూములు క్రయ విక్రయాలు చేయకూడదని అన్నారు. ఎంతో విలువైన హిల్ క్రెస్ట్ బంగ్లా ఉన్న ప్రదేశాన్ని అన్యాక్రాంతం చేసుకుని బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై తమ ట్రస్ట్ తరపున న్యాయపోరాటం చేస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించి పలువురు ఉన్నతాధికారులకు లీగల్ నోటీసులు కూడా పంపించడం జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో తమ ట్రస్టుకు 245 పాఠశాలలు, ఆరు హాస్పిటల్స్, 800కు పైగా చర్చ్ లు ఉన్నాయని తెలిపారు. విశాఖ నగరంలో అత్యంత విలువైన హిల్ క్రెస్ట్ బంగ్లా స్థలాన్ని దొడ్డిదారిన పొంది బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు సాగిస్తున్నారని రెవరెండ్ ప్రసన్నకుమార్, ప్రొఫెసర్ డాక్టర్ డేవిడ్ తెలిపారు. అన్యాక్రాంతమైన తమ భూములను దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి పొందుతామని ధీమా వ్యక్తం చేశారు.

ఇందుకోసం న్యాయ పోరాటాన్ని సాగించి సి బి సి ఎన్ సి ఆస్తులను పరిరక్షించుకుంటామని స్పష్టం చేశారు. 13 జిల్లాలకు చెందిన సి బి సి ఎన్ సి ప్రతినిధులు నగరంలో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ టా సి సెక్రటరీ సునిల్ మాక్వానా , కె. అదృష్ట కుమార్, గిద్యోన్ రాజు, వి. రవీంద్ర బాబు, ఈ. విజయ్ కుమార్, రెవ. జై పాల్, నవీన్ కుమార్. తదితరులు పాల్గొన్నారుడ

# విధి రాసిన రెండు హృదయాల కథ 'రాధకు నీవేరా ప్రాణం'

## – ఈ నెల 24న ప్రారంభం – మీ జీ తెలుగులో..




విశాఖపట్నం, విజయభాను న్యూస్ : తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. వినోదంతోపాటు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్స్ని అందిస్తూ అలరిస్తోంది. ఈ వినోదాన్ని రెట్టింపు చేసేందుకు మరో కథతో మీ ముందుకు రానుంది. రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొం దుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24 న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు.. మీ జీ తెలుగులో

జీ తెలుగులో ప్రారంభం కానున్న 'రాధకు నీవేరా ప్రాణం' తెలుగు ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని పంచబోతోంది. ఓ చిత్రకారిణి, ఓ పోలీసు అధికారి మధ్య సాగే ప్రణయగాథనే ఈ సీరియల్. ఇద్దరి జీవితాల్లో ప్రమాదం రూపంలో విధి నడిపించే కథతో సాగే ఈ సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వబోతుంది. తన అభిరుచిని సానబెడుతూ మంచి కళాకారిణిగా రాణిస్తూ కుటుంబ బాధ్యతలతో సాగిపోతున్న రాధిక జీవితం ప్రమాదం బారినపడి ఏమైపోయింది?, హాయిగా సాగిపోతున్న ఓ పోలీసు అధికారి జీవితంలో సంభవించిన పెనుప్రమాదం అతనిని ఎలా మార్చింది? మోడువారిని అతని మనసుని ప్రేమ ఎలా కరిగించింది? ఈ భిన్న ధ్రువాల మధ్య ప్రేమ ఎలా వికసిస్తుంది?.. ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే 'రాధకు నీవేరా ప్రాణం' తప్పక చూడాల్సిందే. ఈ సీరియల్లో నిరుపమ్ పరిటాల, గోమతి ప్రియ జంటగా నటిస్తుండగా, చైత్రా రాయ్ కీలకపాత్రలో కనిపించనున్నారు.

ఇక ఈ సీరియల్లో పోలీసు అధికారి పాత్రలో టెలివిజన్ సూపర్స్టార్ నిరుపమ్ పరిటాల మరోసారి జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తున్నారు. రాధికగా గోమతి ప్రియ నటిస్తుండగా, కార్తిక్ కృష్ణ)గా మీ ముందుకు రానున్నారు నిరుపమ్. "రాధకు నీవేరా ప్రాణం' సీరియల్లో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. కథ, కథనం, ఎమోషన్స్, వినోదం.. ఇలా అన్ని అంశాలను కలబోసిన కథ ఇది. ఈ సీరియల్లో ప్రేక్షకులకు కావలసిన అన్నిరకాల అంశాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని నమ్ముతున్నాను.

ప్రేమ, విధి మధ్య సాగే సరికొత్త సంగ్రామం 'రాధకు నీవేరా ప్రాణం', ఈ నెల 24న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు, మీ జీ తెలుగులో!

# ఎన్టీఆర్, ఎఎన్ఆర్ చిత్ర సీమకు రెండు కళ్ళు

## కళాకారుల సంఘం అధ్యక్షులు మహ్మద్ ఖాన్



విశాఖపట్నం, విజయబాను న్యూస్ : తెలుగు చలన చిత్ర సీమలో ఎన్.టి రామారావు, అక్కినేని నాగేశ్వరరావు రెండు కళ్ళని విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ ఖాన్ అన్నారు. స్వర రాగ తరంగిణి, స్వరార్చన సంయుక్తంగా శనివారం సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో నిర్వహించిన శత పురుషుడు, యుగ పురుషుడు శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు.

ముఖ్య అతిధిగా హాజరైన మహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఎన్టీఆర్, అక్కినేని నటించిన చిత్ర గీతాలతో ఇటువంటి కార్య క్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. అల్లిపిల్లి నర్సింగరావు, సత్యవతి పాడిన రా వెన్నెలదొరా, భూపతిరావు, కళ్యాణి పాడిన వసంతగాలికి, పోలీస్ నర్సింగ్, ఎన్. రాజేశ్వరి పలుక రించితేనే, భూపతి, రాధారాణి పాడిన ఓ చిన్నదానా వంటి పాటలు పాడి ఎన్టీఆర్, అక్కినేనిలకు పాటలతో నివాళులర్పిం చారు. రాధారాణి వ్యాఖ్యాతగా వ్యవహరించిన కార్యక్రమంలో ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం కార్యదర్శి చెన్నా తిరుమలరావు, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, ఇరు సంస్థల అధ్యక్షులు డి. భూపతిరావు, అల్లిపిల్లి నర్సింగరావు పాల్గొన్నారు.



రంజాన్ పండుగ సందర్భంగా, కోట వీధిలో శుభా కాంక్షలు తెలియజేసుకుంటున్న డాక్టర్. సీఎంఏ. జహీర్ అహ్మద మరియు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి. గణేష్ కుమార్.

## పెట్రోలు బంకులలో సూపర్ వైజర్ పోస్టులు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు, ఐ.టి.డి.ఎ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న పాడేరు, ముంచంగిపుట్టు అనంతగిరి, అరకు, కొయ్యూరు పెట్రోల్ బంక్ లలో ఐదు సూపర్ వైజర్ కమ్ అకౌంటెంట్ పోస్ట్ లకు సంబంధిత సబ్జెక్టులలో డిగ్రీ (మ్యాథ్స్, కంప్యూటర్, కామర్స్ , ఇంజనీరింగ్) అర్హత కలిగిన అభ్యర్థులనుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు డివిజన్ లోకల్ అభ్యర్థుల నుండి తాత్కాలిక పద్దతి లో నియమించుట జరుగుతుందని తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన పాడేరు డివిజన్ స్థానిక అభ్యర్థులు కలెక్టర్ ఆఫీస్ లోగల సివిల్ సప్లయిస్ ఆఫీస్ లో సంప్రదించి వివరాలు తెలుసుకొని దరఖాస్తులు పొందాలని, పూర్తి చేసిన ధరఖాస్తులు ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం 02 గంటల లోపు సివిల్ సప్లయిస్ కార్యాలయంలో నేరుగా గానీ పోస్టు ద్వారా గానీ అందజేయాలని కోరారు. పోస్టుల భర్తీ పూర్తిగా ప్రతిభ ఆధారంగా, పార దర్శకంగా చేపట్టడం జరుగుతుందని, అభ్యర్థులు ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు.

# రక్తదానం ఒకరి ప్రాణ దానం



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు,రకాన్ని దానం చేయడం ఒకరికి ప్రాణ దానం సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాలు పోతున్నాయని, యువత రక్తా దానం చేయాలని అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆష్తోష్ శ్రీవాత్సవా అన్నారు. శనివారం స్థానిక మోదమాంబ పాఠశాలలో గత పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్గీయ గొల్లవిల్ల నరసింహ మూర్తి 3వ వర్ధంతి సందర్బంగా అల్లూరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తా దాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ పాల్గొన్నారు. సుమారుగా 83 మంది యువత రక్తాన్ని దానం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి, అడ్వొకెట్ మోహన్, రెడ్ క్రాస్ సభ్యులు, పి, సూర్యారావు, జి,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మే డేను విజయవంతం చేయాలి

## అమ్మన్నాయుడు




పొందూరు, విజయభాను న్యూస్ : మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్య క్షులు సిహెచ్.అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. సిఐటియు మండల మహాసభ శుక్రవారం పొందూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తుందని విమర్శించారు. కార్మిక హక్కులు కాలరాస్తూ పెట్టుబడిదారులకు కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేవిధంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చిందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, కనీస పెన్షన్ రూ.పది వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. అంగన్వాడీ సెంటర్లు ఉదయం 12 గంటలు వరకు ఒంటిపూట నిర్వహిస్తూ కార్యకర్తలను మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉండమని అధికారులు చెప్పడం సరైనది కాదన్నారు. అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విఆర్ఎలకు రికవరీ చేసిన డిఎను తిరిగి చెల్లించాలన్నారు. పార్లమెంటులో తన మంద బలంతో ఆమోదింపచేసుకున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్య రంగాలకు నిధులు పెంచాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లకు పెంచాలన్నారు. ప్రజా పంపిణీకి నిధులు కేటాయించి 14 రకాల సరుకులు సబ్సిడీ ధరలతో అందించాలన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు.

**మండల కమిటీ ఎన్నిక :** వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అమ్మన్నాయుడు ఆధ్వర్యాన సిఐటియు నూతన మండల కమిటీని ఎన్ను కున్నారు. సిఐటియు మండల కన్వీనర్గా పి.అప్పలనాయుడు, కో-కన్వీనర్లు, కమిటీ సభ్యులుగా ఎస్.రమణమ్మ, రమాదేవి టి.త్రినా థరావు, అనకాపల్లి రాధాకృష్ణ, బి.లక్ష్మీ నారాయణ, మణిలను ఎన్నుకున్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



విజయనగరం, విజయభాను న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.రామచంద్రరావు, కంది వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా అధ్యక్షులు రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎస్ రద్దు చేయాలని, డిఎలు విడుదల చేయాలని, పిఅర్సి ఒప్పందాలు అమలు చేయాలని, 1వ తేదీనే జీతాలు చెల్లించేలా చట్టం చేయాలని, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ న్యాయపరమైన ఇబ్బందులు తొలగించడానికి కృషి చేయాలని, కార్యదర్శుల గ్రేడ్లు 6 స్థానంలో, 2 లేక మూడుకు కుదించాలని, పెన్షనర్ల, కంటిం జెంట్, కాంట్రాక్టు, అర్టిసి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరిం చాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా పరిష్కారం కావడం లేదన్నారు.

## పద్మశాలి సేవా సంఘం నాయకులను కించపరిచే విధంగా వాట్సాప్ గ్రూప్ల్లో పెట్టడం వలన అతనిని సంఘం నుంచి తొలగించాము

## పద్మశాలి సేవాసంఘం అధ్యక్షుడు కొప్పల రమేష్



భీమునిపట్నం : విజయ బాను న్యూస్ : పద్మశాలి సేవా సంఘం సభ్యుడు గిడుతూరి శ్రీనివాస్ మిగతా పద్మశాలి సేవా సంఘం నాయకులు ను కించపరిచే విధంగా వాట్సప్ గ్రూఫ్ లలో పెట్టడం వలన అతనిని సంఘం నుంచి బహిష్కరించి పంపించినట్లు పద్మశాలి సేవాసంఘం అధ్యక్షుడు కొప్పల రమేష్ అన్నారు. శనివారం ఆయన తగరపువలస పద్మశాలి సేవా సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ సంఘం లో ఉన్న వారికి కొన్ని నిబంధనలు ఉన్నాయనీ, వాటిని వ్యతిరేకంగా ఎవరైనా పాల్పడినట్లయిన వారిని అధ్యక్షుడు తొలగించే అధికారం ఉంటుందని అన్నారు. అంతేకాకుండా సంఘం లో ఉన్న ఒక సభ్యుని మీద అసభ్య పదజాలంతో దూషించడం జరిగిందనీ ఇలాంటి వ్యక్తులు వలన సంఘంనకు చెడ్డ పేరు వస్తుందనీ అందరూ తీర్మానం చేసిన తర్వాతనే అతడిని తొలగిం చామని అన్నారు. తగరపువలస బంగా రమ్మ పాలదారి పుట్ట వద్ద హుండీ లో డబ్బులు ఎక్కువగా ఉండడంతో దానిలో డబ్బులు నిండిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు మాకు చెప్పడంతో ఆ హుండీ లో డబ్బులు రాధికా అప్పారావు కీ అప్పజెప్పినట్లు తెలిపారు.

అంతేకానీ కొప్పల కృష్ణ వద్ద ఆ హుండీ డబ్బులు ఉన్నాయనీ అసభ్యంగా మాట్లాడడంతో గట్టిగా అడిగానే తప్ప శ్రీను ను కొట్టలేదనీ చెప్పారు. సంఘం అంటే కేవలం పద్మశాలి సేవా సంఘం మాత్రమే కానీ సంఘం లో చిచ్చుపెడితే చూస్తూ ఊరుకోబోమనీ అన్నారు.

# కపాలభాతితో కాంతివంతమైన ఆరోగ్యం

**కపాలభాతి ప్రాణాయామం ఆడవారికి అనేక సమస్యల నుండి బయట పడటానికి చాలా సహాయపడుతుంది. ఒక నిర్దిష్ట సమయంలో అనేక భంగిమలను సాధన చేయవచ్చు. కపాలభాతి అనే పదం సంస్కృతం నుండి వచ్చింది. కపాల అంటే మస్తిష్కం అని,భాతి అంటే కాంతి లేదా మెరుపు అని అర్థం. ఈ భంగిమను అనుసరించటం ద్వారా చర్మంలో మెరుపు మరియు తాజాదనాన్ని గమనించవచ్చు.ఈ మార్పు అనేది ఒక్క రాత్రిలో రాదు. దీనిని సాధించటానికి చాలా కష్టపడాలి. యోగా వ్యాయామాలు శ్వాస నియంత్రణ మరియు సంతులనం నిర్వహణలో సహాయపడి శరీర అభివృద్ధిలో ముఖ్యమె%న పాత్రను పోషిస్తాయి. ప్రాణాయామం శ్వాసతో సంబంధం కలిగి ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు, ఆత్మలను అందిస్తుంది. ఈ శక్తివంతమైన భంగిమ ప్రాథమికంగా చైతన్యాన్ని నింపటంలో సహాయపడి, వ్యవస్థకు ఒక టానిక్ వలే పనిచేస్తుంది. అందువల్ల ఈ ప్రాణాయామం వల్ల కపాలం శ్వాసలో మెరుస్తూ మంచి శ్వాస తీసుకుంటుంది. నిర్దిష్ట సమయంలో కపాలభాతి వ్యాయామాన్ని సాధన చేయటం ద్వారా కాపాలానికి మంచి శ్వాసను అందించవచ్చు.**



కపాలభాతి టెక్నిక్ నిర్వహించటానికి దశలు:

1. ఈ భంగిమను ప్రారంభించటానికి మీరు ఒక సౌకర్యవంతమైన స్థానంలో కూర్చోవాలి. అలాగే వెన్నెముకను నిటారుగా ఉంచి,ఉదరాన్ని సాధ్యమైనంత వరకు సౌకర్యవంతంగా ఉంచాలి.
2. మోకాళ్ళపై చేతులను ఉంచాలి. మోకాళ్ళ మీద అరచేతులను ఉంచాలి.
3. పొట్ట కింద బాగంలో దృష్టి పెట్టాలి. మంచి పరిపూర్ణత సాధించడానికి అరచేతులను మోకాళ్ళ మీద నుంచి పొట్ట కింద బాగంలో పెట్టి, ధ్యానం చేయాలి.
4. ఇప్పుడు ముక్కు రెండు రంధ్రాల ద్వారా లోతె%న శ్వాసను తీసుకోవాలి.
5. ఇప్పుడు అరచేతులతో పొట్టను శాంతంగా నొక్కి శ్వాసను నియంత్రించాలి.
6. గాలిని పీల్చటం ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. అందువల్ల గాలిని వదిలే క్రమం మీద దృష్టిని కేంద్రీకరించాలి.
7. మొదట 60 నుంచి 70 శ్వాసలతో ప్రారంభించాలి. ఆ తర్వాత 95 నుంచి 105 వరకు నిదానంగా పెంచుకుతూ వెళ్ళాలి. ఊపిరి అడ నట్టు అన్పిస్తే, ఆపి సాధారణ శ్వాస తీసుకోని మరల ప్రారంభించ వచ్చు.
8. ఈ ఆసనం వేసేటప్పుడు నోరు,ముక్కు రెండు అవయవాలు పనిచే స్తాయి. ముక్కు గాలి పీల్చుకోవటానికి మరియు నోరు గాలిని వదల టానికి సహాయపడుతుంది. ప్రతి రోజు 15 నుంచి 20 నిమిషాల పాటు చేస్తే మంచి పలితం కనపడుతుంది.

ఈ ఆసనం వలన కలిగే ఇతర ప్రయోజనాలు: సైనస్ ,ఊపిరితిత్తులు మరియు శ్వాస వ్యవస్థను శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అలెర్జీలకు వ్యతిరేకంగా పోరాడటానికి అవసరమె%న శక్తిని ఇస్తుంది. ఉదర కండరాలు మరియు డయాఫ్రాగమ్ కు శక్తినిస్తుంది.


ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. పునరుత్పత్తి వ్యవస్థ పనితీరును క్రమపరుస్తుంది. జాగ్రత్తలు గుండె సమస్యలు,ఉబ్బసం, అధిక రక్తపోటు, హెర్నియా ఉన్నవారు మరియు గర్భిణీ స్త్రీలు ఈ ఆసనానికి దూరంగా ఉండటం మంచిది. ఈ భం గిమ ఆరోగ్యకరమైన జన నేంద్రియ వ్యవస్థకు అద్భు తంగా పనిచేస్తుంది. పున రుత్పత్తి కోసం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ భంగిమలను పుస్త కాల్లో చదివి లేదా ఫోటోలను చూసి చేయకూడదు. గురువు దగ్గర నేర్చుకొని మాత్రమే చేయాలి.

# ఆహారంతో ఆరోగ్యం



ఆహారంలో ప్రోటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి. దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది. అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు.

# పిల్లలపై న్యుమోనియా నీడలు



పిల్లలపై న్యుమోనియా నీడలు కమ్ముకుంటున్నాయి. కరోనాకు చలి ప్రభావం తోడవ్వడంతో ఈ వ్యాధి చిన్నారులను గడగడలాడిస్తున్నది. ముఖ్యంగా ఈసారి చలితీవ్రత అధికంగా ఉండటంతో పిల్లల్లో ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు పెరుగుతున్నట్లు నిలోఫర్ చిన్నపిల్లల విభాగాధిపతి ప్రొఫెసర్ ఉషారాణి తెలిపారు. చలి పులి పంజా విసురుతున్నది. చిన్న పిల్లలను న్యుమోనియా వెంటాడుతున్నది. కరోనాకు చలి ప్రభావం తోడవ్వడంతో న్యుమోనియా కోరలు సాచుతున్నది. ఇప్పటికే నగరంలో 30శాతం మంది చిన్నారులను ఈ వ్యాధి వెంటాడుతున్నది. ప్రతిరోజు నిలోఫర్ దవాఖానకు దాదాపు 80మంది చిన్నారులు న్యుమోనియాతో బాధపడుతూ చికిత్స నిమిత్తం వస్తున్నారు. కేవలం నిలోఫర్ లోనే ఇలా ఉంటే నగర వ్యాప్తంగా ఉన్న దవాఖానల్లో కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నాయి. అయితే తల్లిదండ్రులు వ్యాధి తీవ్రత ముదరక ముందే వైద్యులను సంప్రదించాలని, నిర్లక్ష్యం చేస్తే పిల్లల ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. తల్లిపాలతో న్యుమోనియాను అడ్డుకోవచ్చని సూచిస్తునా

పిల్లలకు సంబంధించిన వ్యాధుల్లో అత్యంత ప్రమాదకరమైనది న్యుమోనియానే అని, దీనివల్లనే 5 ఏండ్లలోపు పిల్లల్లో మరణాల రేటు అధికంగా ఉంటుందన్నారు. ఈ వ్యాధి వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 2.5 మిలియన్ల మంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని డబ్ల్యూహెచ్ఓ గణాంకాల ద్వారా తెలుస్తున్నది. గ్రేటర్‌లో 30శాతం మంది పిల్లలు ఈ న్యుమోనియా వ్యాధితో బాధపడుతున్నట్లు ఐఏపీ(ఇండియన్ అకాడమి ఆఫ్ పీడియాట్రిక్)వర్గాలు చెబుతున్నాయి. నగరంలోని నిలోఫర్ దవాఖానకు ప్రతిరోజు ఓపీ కోసం సుమారు 500మంది రోగులు వస్తే వారిలో 50నుంచి 80కేసులు న్యుమోనియాకు సంబంధించి ఉంటున్నట్లు నిలోఫర్ ఓపీడీ ఇన్‌చార్జి, ఆర్ఎంఓ డాక్టర్ రమేశ్ దాంపురి తెలిపారు. వీరిలో రోజుకు సుమారు 10నుంచి 12మందిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని చికిత్స అందిస్తుండగా, మిగిలిన వారికి ఓపీలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు.

ఇది కేవలం నిలోఫర్ దవాఖానకు సంబంధించిన లెక్కలు మాత్రమేనని తెలిపారు. ఇక చిన్నపిల్లలకు సంబంధించిన క్లీనిక్‌లు, దవాఖానల్లో ఈ కేసులు అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. అమెరికా వంటి దేశాల్లో ఇన్‌ఫ్లుయంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్‌సీవీ)వంటి వైరస్‌లతో న్యుమోనియా సంక్రమిస్తే మన దేశంలో ట్యూబర్‌కిలోసిస్ అనే బ్యాక్టీరియా ద్వారా ఎక్కువ సంక్రమిస్తుందని వైద్యులు తెలిపారు. పిల్లల్లో న్యుమోనియా వ్యాధిని సకాలంలో గుర్తించకపోవడంతో వ్యాధి తీవ్రత పెరిగి ప్రమాదస్థాయికి చేరుకుంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యాధిపై ప్రజల్లో అవగాహణ లేకపోవడంతో రోగుల సంఖ్య, మరణాల సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని 2009 నుంచి ప్రతి ఏటా నవంబర్ 12న ప్రపంచ న్యుమోనియా దినంగా పరిగణిస్తున్నారు.

**ఎలా సోకుతుంది?**

బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్‌లతో పాటు ఇన్‌ఫ్లూయెంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్‌సీవీ)ల వల్ల న్యుమోనియా వ్యాధి సోకుతుంది. స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియాతో కూడా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. న్యుమోనియాలో రెండు రకాలు ఉన్నాయి.

1. బ్యాక్టీరియాతో వచ్చే న్యుమోనియా 2. వైరల్ ఇన్ఫెక్షన్స్. అంటే సమాజంలో కలిగే మార్పుల వల్ల వచ్చే న్యుమోనియా. దీన్ని కమ్యూనిటీ అక్వైర్డ్ న్యుమోనియా అంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, ఇన్ఫెక్షన్‌ల వల్ల వస్తుంది. దవాఖానల్లోని ఇన్ఫెక్షన్‌ల వల్ల వచ్చే న్యుమోనియాను హెల్త్‌కేర్ అసోసియేటెడ్ న్యుమోనియా అంటారు. ఇది దవాఖానల్లో చేరినప్పుడు అక్కడి ఇన్ఫెక్షన్‌లు లేదా ఇన్‌ఫ్లుయంజాతో బాధపడే వారి నుంచి సోకుతుంది. ముఖ్యంగా 5సంవత్సరాల లోపు పిల్లలకు, హెచ్ఐవీతో బాధపడే పిల్లలకు ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు.

**వ్యాధి లక్షణాలు** నిమిషానికి 30సార్లకంటే ఎక్కువసార్లు శ్వాస తీసుకోవడం

- పొత్తికడుపు, ఛాతిలో నొప్పి
- నోటి చుట్టూ చర్మం
- నీలిరంగుకు మారడం
- పక్కలు ఎగేయడం%అ% ఆయాసం
- తీవ్రమైన జ్వరం
- ఊపిరి పీల్చుకోవడంలో అస్వస్థత
- దగ్గు

న్యుమోనియాను అడ్డుకునే వ్యాక్సిన్‌లు ఇవే

- బీసీజీ
- పెంటావ్యాక్
- హిబ్
- న్యుమోకోకల్
- మిజిల్స్
- ఫ్లూ షాట్

65 ఏండ్లు దాటిన వారికి ప్రమాదమే..

ప్రపంచంలో శిశువులు, వృద్ధుల మరణాలకు పెద్ద ఎత్తున కారణమవుతున్న అతి పెద్ద సంక్రమిత వ్యాధుల్లో న్యుమోనియా ఒకటి. ఊపిరితిత్తుల్లో నీరు చేరి బాధితులకు ఊపిరందని పరిస్థితి తలెత్తుతుంది. 65ఏండ్ల వయస్సు దాటిన వారికి రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల ముప్పు అధికంగా ఉంటుంది. పొగాకు, మద్యం సేవించే వారు చలి కాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తి స్థాయి చికిత్స అందుబాటులో ఉంది. - డాక్టర్ రఘుకాంత్, పల్మనాజిస్టు, మెడికవర్ ఆస్పత్రి.

తల్లిపాలతో న్యుమోనియాను అడ్డుకోవచ్చు

సాధారణంగా తల్లిపాలతో బిడ్డలో రోగ నిరోధక శక్తి స్వతహాగా పెరుగుతుంది. తల్లిపాలు తాగిన పిల్లల్లో న్యుమోనియాను ఆరుసార్లు అడ్డుకునే శక్తి శిశువులో ఉంటుంది.

ప్రభుత్వం టీకాలను పిల్లలకు పూర్తి ఉచితంగానే ఇస్తుంది. వ్యాక్సినేషన్ 80శాతం దాటితే న్యుమోనియా బారినుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. చల్లగాలి, పొగ, పెద్దవారిలో ఉన్న ఇన్ఫెక్షన్స్ ద్వారా పిల్లలకు న్యుమోనియా సోకుతుంది. 5 ఏండ్లలోపు వయస్సుగల పిల్లల్లో మరణాలు ఎక్కువగా సంభవిస్తుంటాయి. గతంలో ప్రధానిని కలిసినప్పుడు న్యుమోకోకల్‌ను ప్రభుత్వ టీకా షెడ్యూల్‌లో చేర్చాలని కోరాను. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రారంభదశలోనే హాస్పిటల్‌కు తీసుకువస్తే 99శాతం నయం చేయవచ్చు. ఆలస్యమైతే ప్రమాదం.

# దైవారాధనలో రాగి పాత్ర

ఈ రోజుల్లో కూడా పూజాది కార్యక్రమాలకి వెండి, బంగారు పాత్రలు ఉపయోగించే వారు లేకపోలేదు. అయితే ఒకప్పటికంటే ఇప్పుడు అలాంటివారి సంఖ్య తగ్గిందనే చెప్పాలి. ఇక మధ్యతరగతి వారు కూడా ఇత్తడి - రాగి పాత్రలను వాడటం చాలావరకు తగ్గించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎవరి ఇంట్లో చూసినా స్టీలు పాత్రలే దర్శనమిస్తున్నాయి. పూజకి ఉపయోగించే అన్ని రకాల పాత్రలు నేడు స్టీలులోనే కనిపిస్తున్నాయి. నగిషీ కారణంగా స్టీలు ... ఇనుము అనే భావన కలగనీయదు. ఈ కారణంగానే దీని వాడకం అంతకంతకూ పెరుగుతూపోతోంది.అయితే ఇటు ఆరోగ్యపరంగాను ... అటు ఆధ్యాత్మిక పరంగాను స్టీలు పాత్రలను వాడకూడదని శాస్త్రం చెబుతోంది.

**పూజలకు స్టీల్ పనికిరాదు:**

స్తోమత వుంటే వెండి - బంగారం, లేదంటే ఇత్తడి - రాగి పాత్రలను వాడటమే అన్ని విధాలా మంచిదని చెబుతోంది. స్టీలు ( ఇనుము) శని సంబంధమైన లోహం కనుక, దానికి బదులుగా ఇతరలోహాలతో చేసిన పాత్రలను మాత్రమే పూజకు వాడాలనీ, అప్పుడే ఎలాంటి దోషాలు లేని పరిపూర్ణమైన ఫలితాలను పొందవచ్చని స్పష్టం చేస్తోంది.

**రాగితో ఆరోగ్యం బోలెడు:**

గతంలో రాగి చెంబు, రాగి బిందె, రాగి గ్లాసు, రాగి ప్లేటు ఇలా ఎక్కువగా రాగి వస్తువులనే వాడే వారు. కాని నేడు ఫ్యాషన్ ఎక్కువయ్యి ప్లాస్టిక్ వచ్చిపడింది. దాంతో రాగి పాత్రల వాడకం బాగా తగ్గిపోయింది. నీళ్ళు తాగాలంటే ప్లాస్టిక్ బాటిల్స్, లంచ్ బాక్సులు కూడా ప్లాస్టికే. నేటి ఇళ్ళు మొత్తం ప్లాస్టిక్ సామానుల మయమైపోయాయి. అయితే రాగి పాత్రలు వాడడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

రాగిలో యాంటి బ్యాక్టిరియల్ నేచర్ ఉంటుంది. రాగితో చేసిన పాత్రలలో సూక్ష్మ క్రిములు చేరే అవకాశం ఉండదు. కాబట్టి ఇందులో నిల్వచేసే పదార్థాలు చెడిపోయే అవకాశాలు చాలా తక్కువ. మనకి వచ్చే చాలా రోగాలకి నీటి కాలుష్యం ముఖ్యమైన కారణం. రాగి పాత్రలలో నీళ్ళు ఉంచితే అందులో క్రిములు చేరే అవకాశం చాలా అరుదు. అందుకే పాత రోజుల్లో రాగి బిందెలు వాడేవారు.

చెవులు కుట్టినప్పుడు కూడా చిన్న పిల్లలకి కొన్ని చోట్ల మొదటిసారి రాగి తీగలు చుడతారు. ఎందుకంటే పుండు పడకుండా ఉండటానికి. రాగికి వున్న ఆంటి బ్యాక్టిరియల్ లక్షణం పిల్లలకు ఆ ప్రమాదం రాకుండా చేస్తుంది.

గతంలో నీళ్ళు వేడి చేసుకోవడానికి రాగితో చేసిన బాయిలర్లు వాడే వాళ్ళు. ఇందులో వేడి చేసిన నీరు వాడడం వల్ల చర్మ సంబంధిత రోగాలు కూడా తగ్గేవని రుజువు చెయ్యబడ్డాయి.

రాగి చెంబులో రాత్రి నీరు వుంచి పగలు నిద్ర లేవగానే తాగితే చాలా చాలా మంచిది. అలా తాగితే కడు పులో వున్న చెడు అంతా మూత్రం ద్వారా బయటకి వచ్చేస్తుందట. ఈ అలవాటు వల్ల గ్యాస్, కిడ్నీ, లివర్ సమస్యలు కూడా తగ్గిపోతాయి. బ్రిటిష్‌కి చెందిన ఒక యూనివర్సిటీ వాళ్ళు కూడా రాగిపాత్రలలో ఉంచిన నీటిపై పరిశోధన జరిపి పైన పేర్కొన్న విషయాలు నిజమని నిరూపించారు.

**పరగడుపున రాగి పాత్రలో నీళ్లు:**

రాత్రి రాగి చెంబులో మంచి నీళ్ళు వుంచి పరగడుపున తాగితే హాయిగా జీవించవచ్చు. రాత్రి నిద్ర పోయేముందు అర లీటర్ నుండి లీటర్ ఉండే రాగి చెంబు నిండా మంచినీళ్ళు పోసి మంచం పక్కనే పెట్టుకోవాలి ఉదయం నిద్ర లేచి లేవగానే రెండు సార్లు పుక్కిలించి ఊసి ఆ రాగి చెంబులోని నీళ్ల తాగాలి . దీనివల్ల 15 నిమిషాల నుండి అర గంటలోపు సుఖ విరోచనం అవుతుంది. గ్యాస్, కడుపుబ్బరము, కడుపులో మంట, మలబద్ధకం, తేపులు, మొదలైన బాధలన్నీ ఈ అలవాటుతో ఎటువంటి ఔషదాలు వాడే పని లేకుండా పూర్తిగా తగ్గిపోతాయి.

# చందనోత్సవం ప్రాముఖ్యత




మత్స్య పురాణంలో 65వ అధ్యాయం ప్రకారం ఈశ్వరుడు పార్వతీదేవికి అక్షయ తృతీయ వ్రతం గూర్చి చెప్పాడు. వైశాఖ శుద్ధ తదియ రోజున చేసే ఏ వ్రతమైనా , జపమైనా , దానాలు ఏవైనా సరే అక్షయమౌతుంది. పుణ్యకార్యాచరణతోవచ్చే ఫలితం అక్షయమైనట్లే , పాపకార్యాచరణతో వచ్చే పాపం అక్షయమే అవుతుంది. అక్షయ తృతీయ రోజున ఉపవాస దీక్ష చేసి ఏ పుణ్య కర్మనాచరించినా అక్షయము గా ఫలము లభిస్తుంది. అక్షయుడైన విష్ణువును పూజిస్తున్నందునే దీనికి అక్షయ తృతీయ అని పేరు వచ్చింది. ఈ రోజున ఏ శుభకార్యాన్నైనా వారం , వర్జ్యం , రాహుకాలం వగైరాలతో నిమిత్తం లేకుండా జరుపుకోవచ్చునని పండితులు చెప్తున్నా రు. ఇందులో పిల్లలను పాఠశాలలో చేర్చడం , పుస్తకావిష్కరణ , పుణ్యస్థలాలను సందర్శించడం మంచి కార్యాలను చేయవచ్చునని పురోహితులు అంటున్నారు. ఇంకా గృహ నిర్మాణం , ఇంటిస్థలం కొనడం , బావి తవ్వడం వంటి పలు శుభకార్యాలను ప్రారంభించడం ద్వారా మంచి ఫలితాలు చేకూరుతాయని విశ్వాసం. అలాగే అక్షయ తృతీయనాడు శ్రీ నరసింహస్వామి ప్రహ్లాదుడిని అనుగ్రహించిన రోజేనని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఈ పర్వదినాన పుష్పమో , ఫలమో భగవంతుడికి సమర్పించినా , దైవనామస్మరణ చేసినా , చివరికి నమస్కారం చేసినా సంపద , పుణ్యఫలం ప్రాప్తిస్తుందని ప్రతీతి.

## బంగారానికీ అక్షయ తృతీయకీ సంబంధం ఏమిటి ?

మన సంస్కృతిలో ప్రతి పండుగ వెనుకా ఓ కారణం కనిపిస్తుంది. కాకపోతే ఒక్కో సారి ఆ కారణాన్ని మర్చిపోయి , ఆచరణకే ప్రాధాన్యతని ఇస్తూ ఉంటాము. అందు కు ఉదాహరణే అక్షయ తృతీయ. అక్షయ తృతీయ రోజున బంగారం కొని తీరాల్సిందే అన్న స్థాయిలో ఇప్పుడు ఆలోచిస్తున్నారు. నిజంగా అక్షయ తృతీయ రోజు బంగారం కొనాల్సిందేనా ! అసలు బంగారానికీ అక్షయ తృతీయకీ సంబం ధం ఏమిటి ? అక్షయ తృతీయ రోజున బంగారం కొనితీరాలని ఏ శాస్త్రంలోనూ లేదు. కాకపోతే ఈ రోజున ఏ కార్యాన్ని తలపెట్టినా నిర్విఘ్నంగా సాగుతుందని , ఏ పుణ్య కర్మని ఆచరించినా కూడా దాని ఫలితాలు అక్షయంగా లభిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయి. అందుకనే అక్షయ తృతీయ రోజున తప్పకుండా దానధర్మాలు చేయాలని చెబుతారు. ముఖ్యంగా ఎండలు విపరీతంగా ఉండే ఈ కాలంలో ఉదకుంభదానం పేరుతో నీటితో నింపిన కుండను దానం ఇవ్వమని పెద్దలు సూచిస్తూ ఉంటారు. అక్షయ తృతీయనాడు విష్ణుమూర్తిని పూజించాలని మత్స్య పురాణం పేర్కొంటోంది. విష్ణుమూర్తి పాదాలను అక్షతలతో అర్చించి , ఆ అక్షతలను దానం చేస్తే విశేషమైన ఫలితం వస్తుందని చెబుతోంది. జపం , హెూమం , వ్రతం , పుణ్యం , దానం... ఇలా అక్షయ తృతీయ నాడు చేసే ప్రతి పనీ అనంతమైన ఫలితాన్నిస్తుందని మాత్రమే మతగ్రంథాలు పేర్కొంటున్నాయి. అక్షయ తృతీయనాడు వివాహం చేసుకుంటే ఆ బంధం చిరకాలం నిలుస్తుందనీ , జాతకరీత్యా వివాహబంధంలో ఎలాంటి దోషాలు ఉన్నా తొలగిపోతాయని నమ్ముతారు. అక్షయ తృతీయ రోజున ఏ పని చేసినా అక్షయమైన ఫలితం దక్కుతుంది కాబట్టి , ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే... మన సంపదలు కూడా అక్షయం అవుతాయన్న నమ్మకం మొదలైంది. అయితే కష్టపడో , అప్పుచేసో , తప్పు చేసో సంపదను కొనుగోలు చేస్తే మన కష్టాలు , అప్పులు , పాపాలు కూడా అక్షయంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు పెద్దలు.

## అక్షయ తృతీయ రోజునే చందనోత్సవం ఎందుకు ?

సింహాచలంలో వరాహనరసింహస్వామికి ఏటా చందనోత్సవం జరుగుతుంది ! ఈ రోజు మూలవిరాట్టు మీద ఉన్న చందనాన్ని తొలగించి స్వామివారి నిజరూపాన్ని దర్శించే భాగ్యాన్ని కల్పిస్తారు. దాదాపు పన్నెండు గంటలపాటు ఈ నిజరూపదర్శనం సాగిన తరువాత తిరిగి స్వామివారికి చందనాన్ని అలంకరిస్తారు.

## ఇదంతా అక్షయ తృతీయ రోజునే జరగడానికి కారణం ఏమిటి ?

పూర్వం తన భక్తుడైన ప్రహ్లాదుని కాపాడేందుకు , విష్ణుమూర్తి నరసింహ అవతారం దాల్చిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా తన కోసం సింహాచలం కొండ మీద శాశ్వతంగా కొలువుండమంటూ ప్రహ్లాదుడు నారసింహుని వేడుకున్నాడు. ప్రహ్లాదుని కోరికను మన్నించి స్వామివారు ఇక్కడ వెలిశారు. ఆ స్వామివారికి బ్రహ్మాండమైన ఆలయాన్ని నిర్మించి , నిత్యం ఆయనను కొలుచుకునేవాడట ప్రహ్లాదుడు. అయితే కాలం మారింది. యుగం మారింది. సింహాచలం మీద ఉన్న ఆలయం శిథిలమైపోయింది. చాలా సంవత్సరాల తరువాత ఈ ప్రాంతానికి పురూరవుడు అనే రాజు విహారానికి వచ్చాడు. అప్పుడు ఆయనకు స్వామివారు కలలో కనిపించి.... తన విగ్రహం ఒక పుట్టచేత కప్పబడి ఉందనీ , ఆ పుట్టని తొలగించి తనని దర్శించమనీ చెప్పారు. అప్పుడు పురూరవ మహారాజు సహస్ర ఘటాలతో పుట్ట మీద నీరు పోసి స్వామివారి నిజరూపాన్ని దర్శించారు. ఇదంతా జరిగింది అక్షయ తృతీయ రోజునే అని స్థలపురాణం చెబుతోంది. ఉగ్రమూర్తి అయిన నరసింహుని రూపానికి ప్రకృతి యావత్తూ తల్లడిల్లిపోగలదు. అందుకనే తన మీద చందనాన్ని లేపనం చేయమని పురూరవునికి నారసింహుడు ఆదేశించారు. ఇక మీదట తన నిజరూపాన్ని ఏటా ఒక్కసారి మాత్రమే భక్తులు చూడగలరనీ , మిగతా సమయాలలో చందనపు పూతతో నిండిన తన నిత్యరూపాన్ని మాత్రమే చూస్తారనీ అనుగ్రహించారు. అలా స్వామివారి ఆదేశంతో అక్షయ తృతీయ రోజున మాత్రమే ఆయన నిజరూపాన్ని దర్శించేందుకు చందనోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

## నేడు సింహాచలం దివ్యక్షేత్రం! సింహాద్రి అప్పన్న చందనోత్సవం

స్థలపురాణం : ఈ సింహాచలం దివ్యక్షేత్రం స్థలపురాణం లోతుల్లోకి వెళితే లోకాలను భయకంపితుల్ని చేసిన రాక్షసరాజులు , సోదరులైన హిరణ్య కశిప , హిరణ్యాక్ష సోదరుల కాలం నాటిది. హిరణ్యాక్షుడు భూమండలాన్ని ఆక్రమించుకొని హింసని ప్రజ్వలిమ్పచేసినపుడు ఆ మహావిష్ణువు వామనావతారధారిగా అవతరించి హిరణ్యాక్షుడిని వధించి భూమండలాన్ని రక్షించాడు. తన సోదరుడైన హిరణ్యాక్షుడి మరణాన్ని సహించలేని హిరణ్యకశిపుడు మహావిషునువుపై కక్ష సాధనకై బ్రహ్మ మెప్పు కొరకై కఠోర తపస్సు చేయసాగాడు. ఇంతలో బ్రహ్మ ప్రత్యక్షమై హిరణ్య కశిపుని కోరిక సాధ్యపడదని సెలవిచ్చాడు. హిరణ్యకశిపుడు తేరుకొని తనకు జంతువుతో గాని మనిషితో గాని , పగలు కానీ రాత్రి కాని , ఆకాశంలో కాని భూమిపై కాని మరణం లేకుండా బ్రహ్మ దేవుణ్ణి వరం కోరి పొందాడు. హిరణ్యకశిపుడు తనకు చావే లేదని





గర్వితుడై , భూమండల వాసులంతా తననే పూజించాలని వేధించడం ప్రారంభించాడు. అంతే కాకుండా దేవతలను , మునులను , విష్ణు భక్తులను వేధించసాగాడు.విధి వైచిత్రి , హిరణ్యకశిపుని కుమారుడైన ప్రహ్లాదుడు పుట్టుకతో విష్ణు భక్తునిగా జన్మించాడు. "నారాయణ"నామ జపంతో అనునిత్యం విష్ణు ఆరాధనలో ఉండటం హిరణ్యకసిపునికి ఆగ్రహం తెప్పించి ఎన్ని విధాల ప్రయత్నించినా ప్రహ్లాదుని విష్ణుభక్తిని కించిత్తు మార్చలేకపోతాడు. హిరణ్యకశిపుడు అసహనానికి గురై మదగజాలతో తొక్కించినా , విషసర్పాలతో మధ్యలో పడేసినా ప్రహ్లాదుడు లొంగలేదు. సరి కదా నారాయణ నామ స్మరణతో అడ్డంకుల్ని ప్రహ్లాదుడు అధిరోహించడం హిరణ్యకసుపుని అగ్రహజ్వాలల్ని మరింత రగిలించింది.చివరిగా ప్రహ్లాదుడిని సముద్రంలో తోసి అతనిపై ఓ పర్వతాన్నుంచమని తన భటులను అజ్ఞాపించాడు. భటులు ప్రహ్లాదుడిని సింహాద్రి పర్వతం పైకి ఎక్కిస్తారు. అక్కడి నుండి సముద్రంలోకి ప్రహ్లాదుడిని విసిరి వేసి ఆపై సింహాద్రి పరవతాన్ని పెకిలించి అతనిపై ఉంచాలని వారి ఆలోచన. అంతలో మహావిష్ణువు సింహాద్రి కొండపైకి ఉరికి వచ్చి ప్రహ్లాదుడిని కాపాడారు.అందుచే సింహాద్రి పర్వతం ప్రహ్లాదుడిని మహావిష్ణువు కాపాడిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. తన భక్తుడైన ప్రహ్లాదుని కోరికమేరకు మహావిష్ణువు , హిరణ్యకశిపుని సంహరించిన వరాహావతారం మరియు హిరణ్యాక్షుడిని సంహరించిన నృసింహావాతారముల కలబోతగా వరహనృసింహంగా అవతరించి సింహాచలం దివ్యక్షేత్రంలో కొలువై ఉన్నారు.

**సింహాచలం దివ్యక్షేత్రం ఆలయ చరిత్ర :** తన తండ్రి మరణానంతరం ప్రహ్లాదుడే వరహనరసింహ స్వామి ఉత్సవామూర్తికి తొలిగా ఆలయ నిర్మాణం చేపట్టారని , కృతయుగం ఆఖరులో ఆలయం శిథిలావస్తకు చేరుకుందని తెలుస్తోంది.అయితే తరువాతి కాలంలో రాజ పురురావ తన సతీమణి ఊర్వశితో విహారానికి గుర్రాలపై వెళ్ళగా అతను సింహాచలం దివ్యక్షేత్రం వైపు ఆకర్షింపబడి బురదలో కూరుకుపోయిన వరహనరసింహ స్వామి విగ్రహాన్ని శుభ్రం చేస్తుండగా ఆకాశవాణి స్వామి వారి నిజరూపాన్ని బయట చేయరాదని చందనం పూత పూయాలని సంవత్సరంలో ఒకసారి వైశాఖ మాసం మూడవరోజున మాత్రమే నిజరూప దర్శనం చేయించాలని వినిపించగా రాజ పురురావ స్వామి వారి విగ్రహం పైనుంచి తొలగించిన బురద స్థానంలో చందనం పూత పూయించిన నాటి నుండి నేటి వరకు వరహనరసింహ స్వామి వారి సింహాచలం దివ్యక్షేత్రం అప్రతిహతంగా భక్తుల నీరాజనాలను అందుకొంటూనే ఉంది. అప్పట్లోనే రాజా పురురవ ఆలయాన్ని పునర్నిర్మించారని స్థలపురాణం చెపుతోంది. స్వామి వారి నిజరూప దర్శనం ఒక్క అక్షయ తృతీయ నాడే లభిస్తుంది. ఆలయ ప్రాంగణంలో ఇప్పటికీ విజయనగర సామ్రాజ్యాధిపతి శ్రీకృష్ణదేవరాయలు నాటి శిలాఫలకాలు ఉన్నవి. అయితే కళింగ రాజ్యాన్ని గెలుపొందిన చోళరాజు కులోత్తుంగ-1 కాలం నాటికే ఈ దివ్యక్షేత్రం ప్రముఖంగా వేలుగొందినట్లు చారిత్రిక ఆధారాలు చెపుతున్నాయి. శ్రీక్రిష్ణదేవరాలు వారు , తన సతీమణి తో కలసి స్వామి వారికీ 991 ముత్యాలను మరియు ఇతర విలువైన ఆభరణాలను సమర్పించారని శాసనాలు చెపుతున్నవి.

**సింహాచలం దివ్యక్షేత్రం విశిష్టతలు :** ఈ ఆలయ నిర్మాణం ఇప్పటికి ఎన్నో విశిష్టతలను కలగి ఉంది. పెద్ద గోపురం , 16 స్థంబాల ముఖమండపం , వైష్ణవేటి పురాణాల ఆదారంతో హృద్యంగా చెక్కబడిన కళాకృతులు , భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కప్పస్తంభం , విశాలమైన వరండా వేటికవే ప్రత్యేకతలను సంతరించు కున్నాయి. ఆలయానికి ఉత్తరాన ఉన్న నాట్యమండపం మరొక ఆకర్షణ. ఈ మండపం 96 స్థంబాలను కలిగి ఉన్నది.

**కప్ప స్థంభం :** ఈ స్థంభం అంతరాలయంలో ఉన్నది. ఈ స్తంభం నిర్మలమైన మనస్సుతో ప్రార్థించే భక్తుల కోరిన కోర్కెలు తీరుస్తుందని విశ్వాసం. ఈస్తంభం లోపల సంతనగోపల యంత్రం ప్రతిష్టిమ్పబడిందని అందుచే భక్తులకోరిన కోర్కెలు తీర్చే శక్తి కప్పస్తంబానికి వచ్చిందని నమ్మకం. పిల్లలు లేని జంటలు ఈ స్థంబాన్ని ఆలింగనం చేసుకుంటే సంతానం కలుగుతుందని ప్రతీతి.

**గంగధార :** కొండల పైనుంచి ఔషధ వృక్షాల వేర్లను తాకుతూ వచ్చే ఈ స్వచ్ఛమైన జలధారా ప్రవాహం వద్ద యాత్రికులు ఎంతో విశేష నమ్మకంతో శిరస్నామా చారిస్తారు. ఇలా చేస్తే వారి రోగాలు పోయి ఆరోగ్యం కలుగుతుందని విశ్వాసం.

**సింహాచలం దివ్యక్షేత్రంలో స్వామి వారికి నిర్వహించే వార్షిక పూజాది కార్యక్రమాలు :**

ఉగాది నాడు నిర్వహించే పందిరి రాట ఉత్సవం. (చైత్ర శుద్ధ పాధ్యమి) స్వామి వారిని పెళ్ళికొడుకుగా అలంకరిస్తారు.

వైశాఖ శుక్ల చతుర్ధశి నాడు స్వామి వారి జయంతోత్సవం నిర్వహిస్తారు.

స్వామి వారు వివాహానికి బయలుదేరేముందు రథోత్సవం నిర్వహిస్తారు.

చైత్ర శుద్ధ దశమి నుండి చైత్ర శుద్ధ పౌర్ణమి వరకు స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు.

## చందనయాత్ర లేదా చందనోత్సవం :

వైశాఖ శుద్ధ తదియ అనగా అక్షయ తృతీయ నాడు స్వామివారి నిజరూప దర్శనం కలుగుతుంది. ఈ నిజ రూప దర్శనం సందర్భంగా భక్తుల తాకిడి తెల్లవారు ఝామునుండే ప్రారంభమవుతుంది. సుమారుగా రోజంతా లక్షకు పైచిలుకు భక్తులు హాజరవుతారని దేవాలయ అధికారులు చెబుతున్నారు. నిత్యం నాలుగు పూతల చందనంతో కనిపించే స్వామి ఈరోజు పరిమిత సమయం నిజరూప దర్శనం తరువాత తొలి చందనపు పూత పూస్తారు. ఈరోజే చందనయాత్ర లేదా చందనోత్సవంగా పిలువబడుతుంది. లివైశాఖ పౌర్ణమి :లి చందన సమర్పణలో రెండవ రోజు. ఈరోజు ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు.

**జ్యేష్ట పౌర్ణమి :** చందన సమర్పణలో మూడవ రోజు. ఈరోజు ఎంతో పవిత్ర మైనదిగా భావిస్తారు.

**ఆషాడ పౌర్ణమి :** చందన సమర్పణలో చివరి రోజు.

**తెప్పోత్సవం :** పుష్య బహుళ అమావాస్య నాడు తెప్పోత్సవంగా జరుపుకుంటారు. ఉత్సవమూర్తులను పల్లకీపై వరాహ పుష్కరిణి వరకు ఊరేగింపుగా తీసుకువెళతారు. ఊరేగింపుకు భక్తులు వీధులకు ఇరువైపులా చేరి స్వామీ వారిని దర్శించుకోవటం పరిపాటి.

**కనుమ :** స్వామీ వారి ఉత్సవ మూర్తిని కొండ దిగువన గల వనంలోకి తీసుకువస్తారు. అక్కడి నుండి శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయానికి తీసుకు వస్తారు. ఇచట ఉన్న దేవస్థానం వారి చెరువు వద్ద గజేంద్ర మోక్షం లోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శన చేస్తారు.

**వైకుంఠ ఏకాదశి :** ధనశుద్ధ ఏకాదశి నాడు వైకుంఠ ద్వారాన్ని తెరుస్తారు.

**గిరి ప్రదక్షిణ :** ఆషాడ పౌర్ణమి నాడు చాలమంది భక్తులు సింహాచలం కొండ చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. ఉపవాస దీక్షను పూని సుమారు 34కి.మీ. దూరం ఉండే ఈ కొండ చుట్టూ ప్రదక్షిణ చేసి వరాహనృసింహ స్వామిని దర్శించుకొని ఆహారం తీసుకొంటారు. కొండ చుట్టూ ప్రదక్షిణ చేయలేని వారు ఆలయంలోనే 108 ప్రదక్షిణాలు చేసి ఆధ్యాత్మిక తృప్తి పొందుతారు.

**ప్రయాణ వివరాలు :** బస్సు సౌకర్యం : రాష్ట్రము లోని అన్ని ప్రధాన నగరాల నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు బస్సు సౌకర్యం విరివిగా ఉన్నది. విశాఖపట్నం బస్సు కాంప్లెక్స్ నుండి సింహాచలం కొండ పైకి చేరుకోవటానికి విరివిగా బస్సు సౌకర్యం ఉన్నది.

**రైలు సౌకర్యం :** అన్ని ప్రధాన నగరాల నుండి విశాఖపట్నం జంక్షన్ కు రైలు సౌకర్యం ఉంటుంది. ఇచ్చటి నుండి సింహాచలం కొండ పైకి ప్రతి పది నిముషాలకు సిటి బస్సు సౌకర్యం ఉన్నది.

**విమాన సౌకర్యం :** దేశంలోని అన్ని ప్రధాన నగరాల విమానాశ్రయాల నుండి విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి పలు విమానయాన సంస్థలు సర్వీసులు నడుపుతున్న సంగతి మీకు తెలిసిందే.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com